రాజకీయ ఖైదీల విడుదల
పంజాబు ప్రధానికి లేఖ -
—2-వ పేజీ

మన వ్యవసాయకళాశాల
ప్రారంభోత్సవ వివరాలు
—4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

'మహాత్ముని నూత్న తత్వం'
—2-వ పేజీ

ఇద్దరు మహాత్ముల
అస్తమయం
—3-వ పేజీ

316282

The Andhra Patrika, Madras. } Regd. No 1118. Vol 32. WEDNESDAY. 18th July, 1945. No. 91. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

హిట్లర్ భార్యాసమేతంగా ఆర్జెంటైనా కోస్తాలో దిగాడా?

'షికాగో టైమ్స్' విలేఖరి కథనం

క్వీన్ మాడ్ దీవికి చేరాడని మరొక కల్పన

షికాగో, జూలై 16 'హిట్లర్, అతడి "భార్య" ఇవా బ్రౌన్ ఉభయులూ ఆర్జెంటైనా లో దిగారని. బ్యూనస్ఏర్స్‌నుంచి ఇపుడే వచ్చిన వర్తమానాన్ని బట్టి ఇంచుమించునమ్ముతున్నాను." అని షికాగో 'టైమ్స్' పత్రిక మాంటివిడియో విలేఖరి పంపించిన వార్తను ప్రకటించింది హిట్లర్‌భార్య పురుషదుస్తులు ధరించివున్నదనికూడా తెలుస్తున్నది పాంటగోనియాలో జర్మనులకు చెందిన ఒక పెద్ద జనతలో మాజి నాజీ నిజంత అతడిభార్య ప్రస్తుతం వున్నట్లు తెలుస్తున్నది

ఒకజర్మన్ సబ్మెరైనులో ప్రయాణంచేసి ఈ దంపతులు కోస్తాలోని రహస్యప్రదేశంలో దిగారని వారు దిగినతర్వాత ఆ సబ్మెరైను మిత్రరాజ్యాధికారులకు లొంగిపో లొంగదనీ కూడా ఈ పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది

బ్యూనస్ఏర్స్, జులై 17, ఆర్జెంటైనా సముద్రతీరంలో జర్మన్ "సబ్మెరైన్ - 530" వారంరోజులక్రితం పట్టుబడింది ఈవార్తను ఆధారంగా పెట్టుకొని, "క్రిటికా" అనే ఆర్జెంటైన్‌పత్రిక అడాల్ఫ్ హిట్లర్, అతడిభార్య ఇవా బ్రౌన్ ఇద్దరూ ఈ సబ్మెరైనులో ప్రయాణంచేసి దక్షిణాగ్రసమీపంలో ఆంటార్కిటిక్ ప్రాంతానవున్న క్వీన్‌మాడ్ దీవిలో దిగినట్లు ఒకప్రకటన చేసింది ఈ విషయాన్ని రాయిటర్ వార్తాసంస్థ ప్రచారం చేస్తున్నది.

1938-39 లో ఆంటార్కిటిక్ ప్రాంత పరిశోధనకోసం కొంతమంది జర్మనులు వెళ్లారు హిట్లర్ నివాసమైన "బెర్చెస్‌గాడెన్"నుబోలిన బలీయమైన ఒకదుర్గాన్ని వారుఆ దీవిలో అప్పుడు నిర్మించినట్లు ఈ పత్రిక అభిప్రాయపడుతున్నది.

ఈ "సబ్మెరైన్ 530' ఆంటార్కిటిక్ ప్రాంతానికి వెళ్లిన జర్మను సబ్మెరైనుల దళంలో ఒకటై వుండవచ్చు

బర్లిన్ చాన్సలరీలో మరణించాడన్న హిట్లరు అసలు హిట్లరుకాదు ' హిట్లరు విగ్రహంగల పేరిగాడని మార్టిన్ బర్‌ఘుకోవ్ పరివారం ఉద్ఘాటించినట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరి లోగడ తెలిపిఉన్నాడు. హిట్లరును గురించి ఇంతవరకు అదే ఆఖరి కబురు అందులోనూ ఆ మనిషి హిట్లర్ పోలిక నికృష్టమన్నారు

హిట్లరును గురించి ఇంకా ఎన్నో గాథలు బయలుదేరినవి జలాంతర్గాములోనో భారీ విమానంలోనో జపాను చేరాడని కొందరు, స్పెయిన్‌లోకి పోయాడని కొందరు అంటున్నారు కాని స్పెయిన్ ప్రభుత్వం యీవార్త కాదన్నది జర్మనీలోనే జర్మన్ శస్త్రవైద్యులు సార్ బ్రుచ్ చేత కొత్తముఖంగా మార్పించుకొనిమారు రూపంలో తిరుగుతున్నాడని కొందరంటున్నారు ఏప్రిల్ 27 న హిట్లర్ పరిజనులే హిట్లరుకు విషపు ఇంజక్షన్ యిచ్చి నంపి ఉంటారని స్వీడిష్ రెడ్‌క్రాసు అధ్యక్షుడు కౌంట్ బెర్నడాట్ అంటున్నాడు

వైస్రాయి కార్యవర్గ సభ

న్యూ ఢిల్లీ, జూలై 16 గవర్నరు జనరలు కౌన్సిల్ వ్యవహార వర్గసభ జూలై 16 తేదీ తరువాత న్యూఢిల్లీలో సమావేశమగునని ఒక ప్రత్యేక ఇండియా గెజెట్టు ప్రకటన తెలుపుచున్నది (అ ప్రె)

జిన్నాను ఖాతరీ చేయరాదు.

ఖోజా ముసల్మాను నాయకుడి అభిప్రాయం

బొంబాయి, జూలై 16 — "ముస్లింలీగు సభ్యులలో బుద్ధిమంతులయినవారు ఇప్పటికయినా జిన్నాకు జ్ఞానోపదేశము చేయవలసి ఉంది." అని మహమ్మద్ భాయి ఐ. యం. బి. రాజు చెప్పినాడు. ఈతడు బొంబాయి ఖోజా ముసల్మాను సంఘానికి నాయకుడు.

సిమ్లా సమావేశము భగ్నము అయిపోయి నందుకు విచారపడుతూ ఇంకా ఈ విధముగా చెప్పినాడు

"ముసల్మానులు ఏకాంతముగా ఉండదలచిన పద్ధతిని మానివేసి తక్కిన వారితో సరి సమానముగా దేశ శ్రేయముకోసము పాటుపడవలసిన సమయము ఆసన్నమయింది వేవెల్ ప్రభువు జిన్నాకు అనవసర ప్రాముఖ్యము యిచ్చి సిమ్లా సమావేశము భగ్నము అయిపోయిందని అన్నందుకు ఎంతో విచారముగా ఉంది ముసల్మానులు అధిక సంఖ్యాకులుగా ఉన్న రాష్ట్రాలలో జిన్నాకు పలుకుబడిలేదు ఆ రాష్ట్రాలవారు ఆయనను గమనించడమేలేదు పయిగా ద్వేషముతో ఉన్నారు ఇక ముసల్మానులు అల్పసంఖ్యాకులుగాఉన్న రాష్ట్రాలలో అనేక కారణాలనుంచి ముసల్మానులు అధిక సంఖ్యాకులతో సఖ్యముగా ఉండితీరవలెను

జిన్నా వైఖరి సర్వజన విగితము అందువల్ల ఆతగాడి వైఖరి ఏమైనప్పటికిన్నీ రాజప్రతినిధి తన పథకాన్ని ఆచరణలో పెడతాడని అందరూ అనుకొన్నారు ఎప్పటికైనా ధైర్యముతో ప్రవర్తించక తప్పదు ఈసమయములో రాజప్రతినిధి, ఆధిక్యముగా ప్రవర్తించి ఉండినట్లయితే యెంతో బాగుండి ఉండేది షియాలు-సేమనలిస్టు, ముసల్మానులు - ఇండిపెండెంటు ముసల్మానులు రాజప్రతినిధి పథకాన్ని ఆమోదించి సహకారము చేయడానికి సిద్ధము అయినారు ఆ సందర్భములో వేవెలు ప్రభువు జిన్నాను ఖాతరీ చేయకుండా కాంగ్రెసు ముసల్మానులను ముస్లింలీగుతో సంబంధములేని ముసల్మానులను ఎగ్జిక్యూటివ్ కవున్సిలుకు సభ్యులుగా నియమించి ఉండవలసింది ఇట్లాచేసి ఉన్నట్లయితే ఆయన పథకము చక్కగా హాయిగా సాగి ఉండేది "

టోకియోపై 1500 మిత్రవిమానాలు

గ్వామ్, జూలై 17 విమాన వాహక నౌకలనుంచి ఎగిరి 1500 కు పైగా మిత్ర విమానాలు ఈ రోజు టోకియో నగరంపైకి వెళ్లినవి



దేశభక్త కొండా వెంకటప్పయ్యగారికి కార్పొరేషనువారి సన్మానము

రెండుకోట్ల కాంగ్రెస్ సభ్యులు: 7 లక్షల గ్రామకాంగ్రెస్ సంఘాలు

గాంధీజీ ఏకనాయకత్వము: యస్. కే. పాటిల్ గారి పథకం

బొంబాయి, జులై 16 "జాతీయ కాంగ్రెసుకు రెండుకోట్ల మంది సభ్యులను చేర్పించి కాంగ్రెసును ఇంకా బలయుతముచేసి దేశీయైక్యాన్ని ఉద్ఘాటించడానికి త్రివర్షప్రణాళికను ఏర్పాటుచేయవలెను" అని బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు యస్. కె పాటిల్ చెప్పినాడు

"కాంగ్రెసు బలయుతమయిన పోరాటము సాగించే సంస్థకావలెను వివిధవర్గాలవారున్నూ అందులో పాల్గొనవలెను ఇది నా ప్రణాళికోద్దేశము కాంగ్రెసు కమిటీవారు నా పథకాన్ని ఆలోచించి అంగీకరించగలందులకు త్వరలోనే నా ప్రణాళికను తయారుచేయవలచినాను అప్పుడప్పుడు వ్యవస్థలో మార్పులతో కాంగ్రెసు సంస్థ కిందటి పాదశతాబ్దములో అనేక తుపానులను ఎదుర్కొనినిలచి ఉన్నది ఇప్పుడది బరువయిపోయి స్థాణువు అయింది 1934 వ సంవత్సరమునుంచీ అనేక నూతన సిద్ధాంతాలు కాంగ్రెసులో బయలుదేరి ఆ సంస్థలో అంతర సంస్థలుగా తయారు అయినవి. ఇందువల్ల కాంగ్రెసులో క్రమశిక్షణము పోయింది. పోరాటము సాగించడానికి అసమర్థము అయింది

కాంగ్రెసు తల బరువై పోయిన సంస్థగానూ క్రమశిక్షణములేకుండా పోతున్న సంస్థగానూ అనుభవమువల్ల పొడగడుతున్నది 1942 వ సంవత్సరపు ఉద్యమముతో కాంగ్రెసువారు కండ్లు తెరిచినారు సంస్థ పద్ధతిలో ఉన్న లోపాలు తెలిసినవి ఆ లోపాలను తొలగించాడే ఎంత త్యాగముచేసినా ప్రయోజనము వ్యర్థముఅనిన్నీ అనుభవము అయింది

పునర్నిర్మాణములో కాంగ్రెసు అనిసమష్టిసంఘముగా ఉండవలెను ఒక సంస్థలో వివిధ రాజకీయ తత్వావారున్నూ ఉండడము దాని ఏకత్వానికి భంగకరము అవుతుంది కాంగ్రెసుకు ఒక్కడే నాయకుడు. అతడు గాంధీమహాత్ముడు ఆ మహానాయకుడి నాయకత్వాన్ని కాంగ్రెసువాదులందరూ ఆకుంఠితభక్తితోదృఢనిష్ఠతో గౌరవించవలెను. ఆయన నాయకత్వాన్ని ఈషణ్మాత్రమూ శంకించరాదును ఆయన సత్య-అహింస సిద్ధాంతాలందరూ శిరసావహించవలెను

కార్యక్రమము గ్రామాలలో ఆరంభము కావలెను ఏడులక్షల గ్రామాలలోనూ కాంగ్రెసుసంఘములు స్థాపనము కావలెను కమిటీలో వివిధసభ్యులున్నూ వివిధసమలూ ఆ ఏకనాయకుడి ఉపదేశానుసారము నెరవేర్చవలెను అప్పుడు కాంగ్రెసు ఏపని చేయడానికయినా సాధ్యము అవుతుంది

పార్టీ నాయకత్వానికి ఫ్రాంకో రాజీనామా?

స్పెయిను ప్రభుత్వ విధానం

మాడ్రిడు, జూలై 16 జనరలు ఫ్రాంకో రాజ్యాధిపతి పదోదాను మాత్రం వదులుకోకుండా ఫెలాంగిస్టుపార్టీ నాయకత్వాన్ని విడనాడి తన ప్రభుత్వంలో కొందరిని మంత్రులుగా నియమించగలడని రాజకీయవర్గాలలో సూచనలు తెలుస్తున్నవి ఆతడు నియంతృత్వ పద్ధతిమీద "కాడిల్లో" అనే విరుదాన్ని కూడా వదిలివేయవచ్చునని ఎంచబడుచున్నది కాని అతడు తన అధికారమును సైనికవర్గానికి ఒప్పగించడం మాత్రం జరుగదని విజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

బొంబాయి ఆర్ట్‌స్కూల్ విద్యార్థుల సమ్మె

బొంబాయి, జూలై 16 కొంతమంది విద్యార్థులు అధికారులు బహిష్కరించినందున "జే. జే. ఆర్ట్‌స్కూల్లో" విద్యార్థులు సమ్మె సాగిస్తున్నారు విద్యాశాఖ సలహాదారు వద్దకు విద్యార్థులు రాయబారం వెళ్లుకున్నారు విద్యార్థులు తిరిగి స్కూలులో చేర్చుకునేవరకూ సమ్మె సాగించడానికి నిశ్చయించారు

ఆంధ్రకేసరికి స్వాగతం

బందరు, గుంటూరు నగరం పాలెం నిండిపోలు మున్నసచోట్ల స్థానికులు బహిరంగసభలు జరిపి ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు విదుపలైనందుకు హర్షిస్తూ తీర్మానాలు చేశారు

బెజవాడ పురసంఘ స్వర్ణోత్సవం

బెజవాడ, జూలై 16 జూలై 22, 23 వతేదీలలో బెజవాడ మ్యునిసిపాలిటీ స్వర్ణోత్సవం ఏ పి పాత్రోగారి అధ్యక్షతన జరుగును శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఉత్సవాలను ఉపక్రమిస్తారు

'మిగతా ఖైదీలనూ విడుదలచేయాలి'

ఇండియాలీగ్ కార్యదర్శి కృష్ణమీనన్ ప్రకటన

సిమ్లాసభ వైఫల్యంపై బ్రిటిష్‌ప్రముఖుల అభిప్రాయాలు

లండన్, జూలై 16 ఇంగ్లాండులోని ఇండియన్ కాంగ్రెసుకమిటీ నేడు యీ రీతిగా ఒక ప్రకటన చేసింది -

భారతదేశానికి స్వాతంత్ర్యమును బ్రిటిషువారు యిచ్చివీరాలి మరొక గత్యంతరం బ్రిటిషువారికి లేదు బ్రిటనుకు జపానుతో యుద్ధం సమర్థంగా సాగాలి. పెద్ద రాజ్యాలలో బ్రిటను తలయెత్తుకొని తిరగాలి ఈ రెండు అవసరములకోసం బ్రిటనుకు ఇష్టమైనా సరే, కాకపోయినా సరే భారతదేశంలోని ముఖ్యమైన పెద్దపార్టీతో బ్రిటిష్‌వారు సమాధానపడి వ్యవహారపరిష్కారం చేసుకోవాలి తప్పదు. ఇండియా లోని అన్ని మతాలవారి తరపున, అన్ని వర్గములవారి తరపున ప్రతినిధి సంస్థగా మాట్లాడ గల్గినది కాంగ్రెసు ఒక్కటే కాబట్టి కాంగ్రెసు పార్టీతో బ్రిటిషువారు రాజిపడాలి

కాంగ్రెసు పార్టీవారు సమాధానపడనకు వచ్చినప్పటికీ, ఎన్నాగారు ఆ సమాధాన నిర్ణయమును త్రోసివేయగల్గుచున్నారు. అటువంటి వ్యతీకరణాధికారావకాశమును వినియోగించినారు గాని, ఏ యితర అల్పసంఖ్యాక సంఘమునకైనను గాని కలుగజేసినది సిమ్లాలోని వైస్రాయికాదు ఆ కీలకము లండనులోని బ్రిటిష్ అధికారుల చేతిలో ఉంది

రెజినాల్డు సోరెన్సనుగారు

పార్లమెంటులో కార్మికపక్ష సభ్యుడుగా ఉండినట్టి రెజినాల్డు సోరెన్సనుగారు పత్రికా ప్రతినిధులతో యిలా అన్నారు

ముస్లింలీగు పూర్తి మూలంగానే సిమ్లాసభ వ్యర్థమైంది. మహమ్మదీయుల తరపున ప్రాతినిధ్యము వహింపగలసంస్థ ముస్లింలీగు ఒక్కటే అని మహమ్మదాలీ జిన్నాగారు వాదించారు ఆయన అరీతిగా పిడివాదము చేసియుండనియెడల సభ భగ్నమయ్యేదికాదు ముస్లింలీగువారు ప్రస్తుతం ప్రతిఘటన వైఖరిమాత్రమే అవలంబించారు

ఈ సిమ్లాసభలో కాంగ్రెసు చాలా సహ్యంగా, సౌమ్యంగా వ్యవహరించింది సిమ్లా సభలో భారతదేశ సమస్య చాలా వరకు ప్రపంచదృష్టి నాకర్షించి ప్రపంచానికి ఎక్కువగా గోచరపడింది

భారతదేశంలోని శాసనసభల ఎన్నికలను వీలైనంత త్వరలో జరిపించవలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు ఈ శాసనసభ ఎన్నికలు త్వరలోనే జరుపుటయుక్తము అంగువల్ల ఏపార్టీ బలము ఎంత ఉన్నదో విదితము కాగలదు

(2 వ పేజి చూడుడు)

పంజాబులోని జాతీయ ముస్లిములందరూ కాంగ్రెస్‌వైఖరి బలపరుస్తున్నారు

దేశంలోని ముస్లిములందరి తరపునా లీగు ప్రాతినిధ్యం వహించడంలేదని సవాల్

(ఆంధ్రపత్రిక విలేఖరి)

లాహోరు, జూలై 16 సిమ్లా సమావేశం భగ్నమైనందున ఇక్కడ పంజాబ్ రాజకీయవర్గాలలో నిరాశా భావం ఏర్పడింది సిన్నా మొండిపట్టును ప్రముఖ ముస్లిములు సైతం గర్హిస్తున్నారు.

దేశంలోని ముస్లిములందరి తరపునా లీగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నదని లీగ్ అధ్యక్షుడు చేస్తున్నవాదనకు ఏ మాత్రం బలం లేదని పంజాబుముస్లిములు ఎదురు సవాల్ చేస్తున్నారు పంజాబు శాసనసభలో లీగుతో సంబంధంలేని అనేకమంది ముస్లిములు వుండడమే ఇందుకు నిదర్శనమని కూడా వీరు తమవాదనను బలపరచుకుంటున్నారు ముస్లింలీగువారికే అసెంబ్లీలో స్థానం ఇవ్వడానికి లీగ్ నిరంతరం యెంత కృషిచేసినా ఫలించలేదు

సిమ్లా సమావేశంలో లీగు నాయకుడు సిన్నా సహాయనిరాకరణ వైఖరిని అవలంబించిన ఫలితంగా పంజాబురాష్ట్రంలో లీగు పరిస్థితికే భంగం కలుగవచ్చునని చాలామంది అంటున్నారు జాతీయ దృక్పథం గల ముస్లిములు సిమ్లాలో కాంగ్రెస్ కనబరిచిన వైఖరిని బలపరుస్తున్నారు ముస్లిములీగు ఎత్తులను భగ్నం చేయడానికి పంజాబులోని జాతీయముస్లిము లందరూ ఒక సంస్థగా ఏర్పడవచ్చునని తెలుస్తున్నది

ఆగస్టు సంఘటనలకు గర్విస్తున్నాను

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన

లాహోరు, జులయి 17 "1942 లో యేమేమి జరిగినదో అందుకు గర్వపడుతున్నాను 1942 ఉద్యమంలో పనిచేసిన వారిని నేను ఖండించజాలనని తేటతెల్లంగా తెలియజెప్పుకున్నాను. 1942 కి సాటువచూడుకోవలెనంటే 88 సంవత్సరాలు వెనుదిరిగి 1857 నాటి మహోద్ధతిని తలుచుకోవలెను." అని పండిత జవాహర్‌లాల్ నెహ్రూ నేడు లాహోరు రైలుస్టేషన్ వద్ద జయఘోషచేస్తూ తిన్న చూడవచ్చిన మహాజన సమూహంలో ఉపన్యసించారు 1942 మహోద్యంతాలనుగురించి, సిమ్లాసభను గురించి, పంజాబ్ ప్రభుత్వం పంజాబ్ కాంగ్రెసునాయకులు, ప్రజలను గురించి పండిత నెహ్రూ ఉపన్యాసక్రమంలో బాహాటంగా లేకుండా నిర్మొగమాటంగా తేజంగా వాక్రుచ్చారు

1942 లో సంభవించినదానికి గర్విస్తున్నాను బ్రిటిష్‌ప్రభుత్వానికి ప్రజలుఇష్టాలోబడిపోయి ఉంటే ఎంతో పరితపించేవాడిని ప్రజలు అలా అణగి మణగిపోతే పిరికితనం, పందతనం అనిపించుకునేది అందువలన పుష్కరాలుగా జరిగిన పని ఎందుకూ కాకుండా పోయేది

1942 లో నాయకుడు లేడు, సంఘటింపులేదు, సన్నాహం లేదు అస్త్రశస్త్రాలు లేవు ప్రజలూ నిస్సహాయులు నివ్వరపోయి నిస్పృహలోపడిపోక స్వతః ప్రేరణవల్ల లేచినిలచి సుండెధైర్యంతో నానాకష్టాలుపడి,ఓర్చుకొని ఎన్నెన్నో పోరాట్టాలు సాగించి పాలన చేసేరాజ్యం అగచాట్లు పెట్టి దరిద్రంగా దీనతలో పూడ్చిపెడుతూండగా ప్రజలిక సహించి ఊరుకోలేకపోయారు సెబాస్! అది దిగ్విజయ కలిగించే దుద్దామమైన దృశ్యము

వాలు కుర్చీలలో వాలికూలే విమర్శకులు ఆ ఉద్ధతిలో తప్పలెన్నటానికి కష్టించనక్కరలేదు. అది సలీసైన పని హర్షించజాలనివి, సమర్థించలేనివి అనేకం సంభవించి ఉండవచ్చును. కాని,ఆ ఉదంతాలు, సంఘటనలు విమర్శించి ఖండించి ప్రజలను శిష్యదారిని పెట్టజూచినవారు ఫీరువులు, పందలు, పారుబోతులు 1942 ఉద్ధతికి సాటువ కావలెనంటే 88 ఏండ్లు వెనుక 1857 నాటి ప్రశస్తఘటన స్మరించవలెను! 1942 ఉద్యమంలో పనిచేసినవారిని నేను ఖండించజాలను ఈ మాట విస్పష్టంగా చెబుతున్నాను పేదరైతుల హృదయాలు స్వరాజ్యాభిలాషతో మెరుస్తున్నవికాని పోలీసులు, సిపాయిలు వారిని నేలతొక్కి హింసిస్తున్నారు. పంజాబులో అంత విశేషం జరగలేదు కాని నారాష్ట్రంలో, బీహారులో, బెంగాలులో, దేశంలో చాలా చోట్ల కటికపనులు చేశారు వందలాది గ్రామాలను నాశం చెయ్యటమేనా, కాల్చి బూడిద చెయ్యటమేనా ఒకప్పుడిక్కడ గ్రామాలున్నవన్న ఆనవాలే కన్పించకుండా గ్రామసీములు దున్నగడ్డ విరిచేశారు "

ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, జూలై 17 గాంధి మహాత్ముడు పరివారంతో సర్దార్ వల్లభాయి పటేల్‌తో ఈ ఉదయం సిమ్లా నుంచి వచ్చారు. అందరూ బిర్లాభవంతిలో విశ్రమించి ఈ మధ్యాహ్నం స్పెషల్ రైలులో వర్ధా వెళ్ళిపోతారు

కేంద్రం విడచి రాష్ట్రాలలో రాజ్యం చేయడం కష్టము

రాష్ట్రపతి ఆజాద్ ప్రకటన

ఢిల్లీ, జూలై 17 "ఈ గడిచిన మూడేళ్లలో కమ్యూనిస్టుల చేష్టితాలను గురించి సంజాయిషీ యావత్తు తెలిస్తేగాని ఏమీ అభిప్రాయం నిలబుచ్చను దేశంలో పలు చోట్లనుంచి తీవ్రమైన ఆరోపణలు వారిని గురించి విన్నాను కాంగ్రెసు కార్య సంఘం, అఖిలభారత కాంగ్రెసు సంఘం యీవిషయం విచారించి తేల్చగల" వని రాష్ట్రపతి ఆజాద్ రైలుస్టేషన్‌లో ఎసోసియేటెడ్ ప్రెస్‌విలేఖరితో చెప్పారు. కేంద్రంలో ప్రజాప్రభుత్వం లేకుండా రాష్ట్రాలలో మంత్రివర్గాలు పెట్టడమన్నది చాలా కష్టమని వేరొకప్రశ్నకు బదులు చెప్పారు సిమ్లాసభ విఫలమయినదని కదాయిలా ముందేమి చేస్తారని ప్రశ్నించగా ఆ విషయం ఇప్పుడు చెప్పలేను కాని అవసరాన్నిబట్టి దేశానికి దారి చూపగలమన్నారు సందేశమేమన్నా చెప్పండని కొందరు కాంగ్రెసువారు అడ్గగా ఓపిక పట్టండి అన్నారు ఆజాదుగారు కొంతకాలం కలకత్తాలో ఉండి విశ్రమించవలెననుకుంటున్నారు

న్యూఢిల్లీ, జులై 17 "సిమ్లా సభలో మానిష్టమనుబట్టి, నిర్ధారణనుబట్టి మాకు సవ్యమని తోచినది చేశాము వైఫల్యానికి పూచీ బ్రిటిషు ప్రభుత్వానిదని రాష్ట్రపతి మౌలానా ఆజాద్ ఢిల్లీ రైలు స్టేషనులో తన్ను జూడగోరి పెట్టెదగ్గిర వచ్చిన కాంగ్రెసువారితోను, జాతీయ ముస్లిములతోను ముచ్చటిస్తూ చెప్పారు. వ్యవధానం తక్కువ, కార్యక్లేశం ఎక్కువ ప్రతిక్షణం ప్రజాసేవలో గడపాలి. ప్రజలు రైలుస్టేషన్లవద్దకువచ్చి రొష్టు పెట్టవద్దన్నారు

ఆజాద్‌గారిని చూడటానికి ముస్లిములుకూడా చాలామంది వచ్చారు. జిన్నాగారు వస్తారని ముస్లింలీగువారు కొందరు వచ్చారు కాని జిన్నాగారు రానందున భంగపడి నట్లనిపించి, ఆజాద్‌గారు ఉపన్యసిస్తుండగా కేకలు పెట్టి ఆయన మాటలు వినిపించకుండా గోలచేశారు మాని వేయండని అఫ్రోర్ వలంటీర్లు హెచ్చరించారు. కాని వినకపోయేప్పటికి బైటకు తోసివేశారు. కాని ఆలీగర్ల తిరిగి వచ్చి సవాల్ చేశారు ఘర్షణ జరిగింది. రైల్వే పోలీసువారు సర్దుబాటు చేయవలసి వచ్చింది ఇంతలో మరొక పోలీసు జట్టు కూడా వచ్చింది. పోలీసులు జనాన్ని తుపాకి మడమలతో మెల్లగా బాదినారు, ఆజాద్‌గారు కలకత్తా పోతున్నారు

ప్రయాణాలు

సిమ్లా, జూలై 16. మహాత్ముడు, ఆయన బృందము ఈరోజు వర్ధాకు ప్రయాణమై వెళ్లారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు బొంబాయికి ప్రయాణమైనారు.

రాష్ట్రపతి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ కలకత్తాకు, పండిట్ నెహ్రూ కాశ్మీరానికి బయలుదేరి వెళ్లారు.

ఆధునిక జీవితం నిరంతర కార్యవ్యాపృతమైనది. అందువల్ల ఎన్నకోటంలో కాలము వృథాకాకుండ మనకు సమ్మతమైన వస్తువు కావలి అందువల్ల సమ్మతమైన వస్తువునే విడువకుండా వారుతుంటారు

జాబ్‌కో ఫౌంటింక్ వ్రాతకు సరియైన సాధనము

జయభారత సంపెనీ, మన్మేశ్వరం, బెంగుళూరు.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ యిండియా
సెంట్రల్ ఆఫీసు: బొంబాయి.
షేరుహోల్డర్లకు నోటీసు.

1944 పేపర్ కంట్రోల్ (యెకానమి) ఆర్డరువల్ల విధింపబడిన నిర్బంధములవల్ల, బ్యాంకు ప్రతి షేరుహోల్డరుకు, యీ సంవత్సరము, సెంట్రల్‌బోర్డువారి నివేదిక కాపీని సప్లయిచేయుటకు సాధ్యముకాదు నివేదిక ప్రతులు పరిమిత సంఖ్యమాత్రమే ముద్రింపబడును నివేదికప్రతి కావలసినవారు యే షేర్ హోల్డరయినా, అతని షేర్ల తాలూకు రిజిస్టరు యే స్థలములో వున్నదో ఆయా లోకల్‌బోర్డు సెక్రటరిగారిని వ్రాతమూలముగా అడిగినయెడల అట్టి షేరుహోల్డర్లకు పోస్టాకు అయిపోవుపరకు, నివేదికప్రతులు యేర్పరచి యీయబడును సాలుసరి లెక్కలప్రతులు మాత్రం ప్రతి షేర్‌హోల్డరుకు పంపియీయబడును

సి. డి. దేశ్‌ముఖ్,
గవర్నరు

11 జూలై 1945

ప్రకటన

సికింద్రాబాదు, హైదరాబాదులలో మా ఆంధ్రదిన, వచిత్ర వారి, భారతిమాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు మెస్సర్స్. రాఘవన్ అండు కంపెనీ వారిని శ్రీ వి జి దిమాల్జీగారి స్థానే మా న్యూస్ వెండర్సుగా ది 16-7-45 నుండి నియమించినాము.

మే నే జ రు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ నవమి 1945 సం॥ జూలై 18 బుధవారం బు॥ న రా 2-56 స్వా రా 2 2 వర్జ్యం తె 7-29 కు.

శు॥ దశమి జూలై 19 గురువారం గు॥ ద తె 4-40 విశా తె 4-23 వర్జ్యం ఉ 8-8 మె 9-54 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ నవమి బుధవారము

కేంద్రప్రభుత్వవిధి

నిరంకుశప్రభుత్వ మనస్తత్వము, సామాన్యులకు అగమ్యము. సిమ్లాసభ, భగ్నమైనప్పటికి, ఆసభలో చూపెట్టిన సహకారభావమును ఇకముందు కూడ చూపవలసినదిగ కాంగ్రెసు అధ్యక్షుని, గాంధిజీని రాజప్రతినిధి కోరినట్లు తెలియవచ్చినది అందుకు వారిద్దరు సుముఖత్వము చూపినట్లునూ వార్తవచ్చినది దీనికి తగినట్లుగా నిన్న "సంభాషణలన్నడేమి, ఉత్తర ప్రత్యుత్తరాలలోనేమి, మున్ముందుగూడ, కాంగ్రెసు ఇప్పటి సహకార, సహాయ ధోరణినే అనుసరించునట్లు చూడవలసినదని లార్డు వేవెల్ కోరెను" అని రాష్ట్రపతి ఆజాద్ ఒకవార్తా సంస్థ విలేఖరికి తెలియజేసెను. "కాంగ్రెసు వైఖరి సహాయకారిగా ఉండునని వైస్రాయికి తెలిపినాము. కాంగ్రెస్ అదేవిధముగా ప్రథమములో నిర్ణయించుకొన్నది" అని కూడ తెలియజేసిరి అదివరకూ సిమ్లా సభసందర్భమున వచ్చినవార్తలు, కాంగ్రెసుకు రాజప్రతినిధికి మధ్యనడచిన సంభాషణలు సామరస్యముతో జరిగి పరస్పర దృక్పథముల గ్రహించుటకు తోడ్పడినవని వ్యక్తము చేసినవి.

అయితే రాజప్రతినిధి చూపిన ఈ సామరస్యభావము, సిమ్లాకు ఆహూతులై వెడలిన కాంగ్రెసు నాయకుల యెడలమాత్రమే కాని, కాంగ్రెస్ సంస్థ విషయమై ప్రభుత్వ వైఖరి మారలేదని ఈ రాష్ట్రమున జరిగిన ఒకటి రెండు, ఉదంతములనుబట్టి అనుమానించవలసి వచ్చుచున్నది మధురలో స్థానిక కాంగ్రెసు ప్రముఖులు 15 వ తేది ఒక బహిరంగసభ నేర్పాటుచేసిరి తమిళనాడు కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు, కామరాజ నాడారుగారు కాంగ్రెసు శాసనసభాపక్ష సమావేశకర్త ఎం భక్తవత్సలంగారు ఆ సభలో ఉపన్యసింపవలసి యుండెను. శాంతిభద్రతలను అధికారులు, ఆగస్టు తీర్మాన ప్రస్తావకూడదని షరతు పెట్టుచేసి, సభానమావేశము విరమింపబడెను. అదేపట్టణమున, అదే రోజున అదే విధమైన మరొక సంఘటన జరిగెను. ఆ నగరనర్తకుల సంఘమొకటి తమ వార్షిక సమావేశమునకు పై చెప్పిన కాంగ్రెసు ప్రముఖులలో ఒకరిని అధ్యక్షులుగను, రెండవవారిని ప్రారంభకులుగను ఎన్నుకొనిరి ఈ ఇద్దరు కాంగ్రెసు ప్రముఖులు సమావేశములో పాల్గొనెదరని తెలియగనే, మొదట సమావేశమునకు అనుమతి అడిగినపుడు, వీరిద్దరు ఉపన్యసించెదరని చెప్పలేదనీ, కాబట్టి వారు విరమించుకొనిననే తప్ప సమావేశమున కిచ్చిన అనుమతి ఉపసంహరింపబడునని స్థానిక పోలీసువారు నిర్వాహకులకు తెలియజేసిరట.

స్థానిక పోలీసుల ఈ చర్య ఎంత విపరీతమైనదో వేరుగ చెప్పనవసరములేదు. సమావేశమునకు అనుమతి నివ్వకపోయిన వేరు విషయము. ఇచ్చిన తరువాత ఆగస్టు తీర్మానప్రస్తావ కూడదని షరతుపెట్టుట ప్రపంచ జ్ఞానమునకు విరుద్ధమైన చర్య ఆగస్టు తీర్మానము నేటి భారత రాజకీయములకు మూలము అయినప్పటికీ దాని ఆచరణ దృష్ట్యా రాజకీయములు చర్చించబడుట లేదు. కాని దాని ప్రస్తావ లేక, రాజకీయ ఉపన్యాసము లివ్వమనుట గాలిలో-ఈదమనుట వంటిది ప్రతి ప్రాంతమున ప్రతి సభలోను ఆగస్టు తీర్మానమును గురించి ప్రముఖులు ప్రసంగించుచున్నారు అట్టి సందర్భములో మధుర పోలీసువారు ఆ తీర్మానమును గురించి ఇంత పెదురుట ఎందులకో దురూహ్యము. బహుశః సంకుచితమైన ఈ చర్యవల్ల తాము బ్రిటిషు సామ్రాజ్యశాంతి భద్రతలను కాపాడుచున్నామని వారు తలచిరి కాబోలు! తమ చిన్న ఉద్యోగములను గురించి పెద్దగా తలచేవారి చర్యలు ఈ విధముగనే ఉండునని. దేవతలు అడుగుపెట్టుటకు జంకే ప్రదేశములోకి మూర్ఖులు చొరబడుదురన్న ఆంగ్ల సామెత వారికి చక్కగా వర్తించును. ఇక రెండవ సంఘటనగురించి చెప్పవలసిన అగత్యగ్రహణకు అతీతము

స్థానిక ప్రభుత్వాధికారుల చర్యలు ఈ విధముగ నుండగా, రాజప్రతినిధి కోరిన, సామరస్య, సహకారభావమును, కాంగ్రెసు ఎట్లు చూపగలదు! చూపినను దానికి ప్రయోజన మేమున్నది! మధుర పోలీసు చర్యలవంటివి వాటిని భగ్నపరచక మానవు రాజప్రతినిధి కనుక కాంగ్రెసు యొక్క సంపూర్ణ సహకారము కోరిన, తైనందిన, రాజకీయములలో కాంగ్రెసు స్వయంహరించుటకు దానిపైనగల నిషేధములను, తొలగించి, నిర్బంధమునందున్న కాంగ్రెసువారి నందరినీ వెంటనే విడుదల చేయవలసి యున్నది అంతేకాని, పెద్ద నాయకులను గౌరవముగా చూచిన చాలదు గాంధీజీకి ప్రత్యేక పైలు నేర్పాటు చేయుట ప్రజలు హర్షించెదరు రాజకీయ సమాధానమునకు అదే మాత్రము సహాయకారి కాదు ఇప్పటికంకా కారాగారమున నున్న కాంగ్రెసువాదుల విషయము, కాంగ్రెసుపై గల నిషేధ విషయము, రాష్ట్రపతి అడిగిన రాజప్రతినిధితో ఉత్తర ప్రత్యుత్తరముల పరిమితముగా సవ్యముగా త్వరలో పరిష్కరింపబడునని ఆశించుచున్నాము కాని ఈలోపున ఆ మూడు రాష్ట్రములలో స్థానికాధికారులను నామరస్య భావమును కనుకూలముగా ప్రవర్తించునదని కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములకు సూచింపవలెను

ఆంధ్రపితామహుడు

సోమవారం సాయంత్రము మద్రాస్ కార్పొరేషను వారు ఆంధ్రపితామహుడు దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్యపంతులు గారికి సన్మానపత్రము సమర్పించిరి. ఈ సన్మానము దేశభక్తునికి గౌరవమనుటకంటె, ఆయన కా గౌరవము చేయుటవల్ల కార్పొరేషనువారే తమ్ము తాము గౌరవించుకొనిరనుట ఉచితము.

రాజకీయ మోక్షము కావలెననీ, దేశదాస్యము పోవలెననీ క్రిందటి శతాబ్దములో గమనించిన విద్వాంసులు యావదాభారతదేశములోనూ బహుకొద్దిమంది వారిలో వెంకటప్పయ్యపంతులు గారు ఒకరు ప్లీడరీవృత్తిలో విశేషముగా ధనార్జనచేస్తూ ఆ వృత్తిలో నాయకుడుగా ఉండి ప్రభుత్వమన్నవలకు పాత్రుడు కాబోతున్న సమయములో దేశ దౌర్భాగ్యమునకు వాపోయి రాజకీయ మోక్షానికి పాటుబడ సంకల్పించుకొని వృత్తికి స్వస్తి చెప్పిన ప్రథమరాజయవేత్త యావదాభారతదేశములోనూ శ్రీ వెంకటప్పయ్యపంతులు గారు అంతేకాదు. దేశదాస్య విమోచనానికి రాజకీయ స్వాతంత్ర్యానికి ప్రథమసోపానము వివిధ రాష్ట్రములూ భాషాప్రయుక్తములుగా ఉండవలెనని చాటినాడు

పంతులుగారికి ఎనభై సంవత్సరాలు నిండినవి. ఇంత వృద్ధాప్యములోనూ అవిరతోత్సాహముతో సవయోవనుడికి వలె రాజకీయ స్వాతంత్ర్యానికి పాటుబడుతున్నారు వీరిని మద్రాసు కార్పొరేషన్ సన్మానించి ధన్యము అయింది.

మానవ పరమాయుర్దాయము అయిన నూటఇరవై సంవత్సరములూ జీవించి మార్గదర్శకులు గానూ, పురోగాములుగానూ ఉండేట్లు చేయవలెనని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము.

వేవెల్‌కు పరిస్థితులు అనుకూలించలేదు

పి. ఎస్. సప్రూ ప్రకటనము

అలహాబాద్, జూలై 16 ఆనరబుల్ పి ఎస్. సప్రూ ఈ దినము ప్రకటన చేసినాడు

"సిమ్లా సమావేశము భగ్నము అయినందుకు విచారపడుతున్నాను ఈ సంప్రదింపులలో కాంగ్రెసు నాయకులు చూపించిన తెలివి తేటలకు - సామర్థ్యానికి - లౌక్యానికి - మెచ్చుకొని తీరవలెను అబుల్ కలాం ఆజాద్ ప్రకటనవల్ల కాంగ్రెసు సమావేశము భగ్నము కావటం కూడదని ఎంత న్యాయముగా, ఎంత ధర్మముగా ప్రవర్తించిందీ బోధపడుచున్నది జాతీయవాదులు ముస్లింలీగు వారి విషయములో పోరాని పరాయపోయి నారని కూడా కొందరంటున్నారు జిన్నా వైఖరి రుచి అయింది మౌలానా ఆజాద్‌ను తోసివేయడమే కాకుండా ముస్లిములు అధిక సంఖ్యాకులుగా ఉన్న రాష్ట్రాలు ముసల్మాను ప్రధానామాత్యులనుకూడా తోసివేసి అన్నాడు జిన్నా చెప్పినట్లు ముస్లింలీగు మరూపన్నందుకు ముస్లిములకు ప్రతినిధి సంఘము కాదని అంటూ వేవెల్ ప్రభువు తన పథకాన్ని అమలు పెట్టకుండా విరమించినారు వేవెల్ అనేకాకారములోకి రాగానే విషయ పరిస్థితులు సంక్రమించినవి ఆయన పూర్వీకులు ఆ విధముగా చేసినారు. అయితే ప్రకటనలన్నూ-లిఖితాలన్నూ ప్రకటనలన్నూ వేవెల్ తలపెట్టిన కార్యక్రమము చిక్కుల పాలైంది చర్చిల్ మధ్యస్థుడు ఆ యిద్దరు పోరీలున్నూ తాత్కాలిక సమస్య పరిష్కారము చేయడానికి విముఖులానిగా లోకానికి చూపించినారు

పరోకని ఎదెస్టు

కలకత్తా, జూలై 14 సమాచారము లో 5 వ [illegible] ఎదెస్టుచేసిన మహాత్మాగాంధీ హనుమంతరావుకు పోలీసు [illegible] నిన్న [illegible] ఎదెస్టుచేసిన

గాంధిమహాత్ముని నూతనతత్వం

ప్రాతవ్యవస్థకు సవాలు

క్రొత్తగ్రంథమునకు డా॥ రాజేంద్రప్రసాద్ పీఠిక

బొంబాయి, జూలై 16 'గాంధిమహాత్ముడు ఒక నూతన తత్వమును, నూతన ఆచరణపద్ధతిని, నూతన కార్యక్రమమును ప్రపంచము యెదుటనుంచియున్నాడు అది పూర్వవ్యవస్థను అంగీకరించునది కాదు పూర్వవ్యవస్థను సర్వతోముఖంగా సవాలుచేయునదైయున్నది అది యిప్పుడు అంగీకరింపబడకపోవచ్చును కాని దానిని నిర్లిప్తభావములో మాత్ర వీలు లేదు' అని శ్రీ వైజి కృష్ణమూర్తిగారు వ్రాసిన క్రొత్తగ్రంథమునకు పీఠికవ్రాయుచు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు చెప్పుచున్నారు ఈ గ్రంథములో శ్రీ కృష్ణమూర్తిగారు అధునాతన పాశ్చాత్యభావములకును గాంధిమహాత్ముని సిద్ధాంతములకును గల తారతమ్యమును స్పష్టీకరింపప్రయత్నించుచున్నారు పీఠికలో డా॥ రాజేంద్రప్రసాద్‌గారు యిట్లు వ్రాసిరి ఈ మహాసంక్షోభములో విక్రమండలి వారు జర్మనీని జయించిరి కాని శాంతి సంస్థాపనము యింకను జరుగవలసియున్నది అత్యంతప్రధానసమస్యలు ప్రపంచము నెదుర్కొనుచున్నవి వ్యక్తులకును వ్యక్తులకును, వ్యక్తులకును ప్రభుత్వములకును, ప్రభుత్వములకును ప్రభుత్వములకును మధ్య వుండవలసిన సంబంధములు నిర్వచించు సమస్య చాలా గొప్పది వ్యక్తులకు సంపూర్ణ స్వేచ్ఛ యెడుసంగితమును గర్వించు దేశములలో సైతము ప్రభుత్వములు విపరీతాధికారములను గైకొని, వ్యక్తి స్వాతంత్ర్యమును చాలవరకు తగ్గించిరి యుద్ధంలో విపరీత జనశాశము, వస్తునాశము మాత్రమే గాక నైతిక అధఃపతనము గూడ జరుగుననను విషయమును, యుద్ధములు నిష్ప్రయోజనమను విషయమును జయించిన దేశములకు నాయకత్వము వహించినవారు గ్రహించినట్లు సూచన లేమియు కానరావు. శాంతికి బునాదులు యివివరకువలెనే యిప్పుడు గూడ ఆయుధబలముపై నిర్మించుచున్నారు ఈ పునాదులు దృఢమైన రాళ్లపై గాక దృఢత్వము బొత్తిగా లేయిసుకపై నిర్మింపబడుచున్నవని కాలమే నిరూపింపగలదు. ఏనప్పటికి ఆరాజనయమను ఒక నూతన దృష్టి గోచరమగుచున్నది ప్రపంచము నందలి యే దేశములోనూ విజ్ఞానులు సంతృప్తి జెందియుండలేరు హృదయకోశములలో ప్రశ్నలు వేయబడుచున్నవి వారికి సమాధానము లొసంగబడుచున్నవి భారములే ముందు ముందు కార్యరూపమున పరిణమించుచుండును. రాజకీయ వేత్తలును, యుద్ధములో నాయకత్వము వహించువారును ఏ కలల భావములను అనుసరింపక రప్పుడు ఇట్లు అనుసరించుటకు కొంతకాలము పట్టిన పట్టనచ్చును అంతియే కనిన నాగిరికత అంతరింపకుండ నుండవలసిన యెడల ద్వేషం స్థానే ప్రేమ నెలకొనవలెను ఇతరులను పీడించి, వారి సంపదను హరించుటకు బదులు సేవాధర్మము నెలకొనవలెను ఇతరులపై అధికారము చెరవు భావమునకు బదులు పరస్పర సహకారభావము యేర్పడవలెను హక్కుల స్థానమును విధులు క్రమించవలెను ద్రవ్యకాంక్ష బదులు త్యాగము, బలవంతమునకు బదులు అంగీకారము, బలవంతంగా విధేయత చూపుటకు బదులు మంతట తామే క్రమశిక్షణకు లోబడు భావము, బలవంతంగా లొంగుటకు బదులు ఐచ్ఛికముగా లొంగుభావము యేర్పడవలెను" (అ. ప్రె)

శిశు విద్య

సేవాగ్రాంలో చర్చలు

సేవాగ్రాం, జూలై 15 ప్రాతిపదిక విద్యా ప్రారంభమునకు పూర్వము పిల్లలకు నేర్పదగిన విద్య విషయమై విచారించుటకు హిందూస్థానీ తాలీమీ సంఘమువారు ఒక ఉపసంఘ మేర్పరిచియుండిరి ఈ ఉపసంఘము నేడిచ్చిన సమావేశమయ్యెను పాఠ్యక్రమముయొక్క ముసాయిదా ఒకటి సభ్యులవారి విచారణకుగాను నివేదింపబడెను దానియందలి ముఖ్య అంశములను సభవారు చర్చించిరి

కస్తూర్బా స్మారక నిధి

ముంబాయి, [illegible] కస్తూర్బా స్మారక నిధి ధర్మకర్తలతో సమావేశమయ్యారు [illegible] కార్యక్రమము విషయ [illegible] నిధి కేంద్రసంఘ కార్యదర్శి శ్రీమతి మృదుల [illegible] కార్యక్రమము వివరించి [illegible] రాష్ట్రములలో నీవకుబలు [illegible] కేంద్రపరిషత్తు స్థాపించు విషయమును గూడ సభవారు చర్చించిరి (అ ప్రె)

"రాజకీయఖైదీలను విడుదలచేయండి"

పంజాబుప్రధానికి రా॥ బా॥ ముకుందలాల్ పూరీ విజ్ఞప్తి

లాహోరు, జూలై 16 విచారణలేకుండ నిర్బంధించిన రాజకీయఖైదీలందరిని వెంటనే విడుదలచేయవలసినదనిన్నీ, శాసనసభకు హాజరుకాని వీలులేని శాసనసభ్యులపై గల నియమనిషేధములను తొలగింపవలసినదనిన్నీ రా బ ముకుందలాల్ పూరీ ఎమ్. ఎల్ ఏ గారు పంజాబుప్రధానికి విజ్ఞప్తి గావించుచున్నాడు "డిటెన్యూలను, పంజాబు ఎసెంబ్లీ సభ్యులను (వీరు ఏపక్షమునకు జెందినవారైనను సరే) విడుదల చేయుట కిది సరియైన అదను ఎంతత్వరగా వీరిని విడుదలచేసిన అంత మంచిది ఇందువల్ల పంజాబుప్రభుత్వంవారికి పంజాబీల సద్భావము విశేషంగా లభింపగలదు ప్రధాని మాలిక్ ఖిజర్ హయాత్ ఖాను రాజకీయఖైదీలను విడుదలచేసినయెడల తన నాయకత్వమున యేర్పడిన పంజాబుప్రభుత్వము అభివృద్ధి నిరోధకమైనదని మాట మాటకి గావింపబడుచున్న ఆరోపణ అసత్యమని నిరూపించినవాడగును' అని ముకుందలాల్ పూరీగారు నుడువుచున్నారు (అ ప్రె)

ముస్లింలీగుకు యు.పి.లో బలంలేదు

కిద్వాయి ప్రకటన

అలహాబాద్, జూలై 15 "భారతీయాశేయాల విషయములో బ్రిటిషు వైఖరి మారిందని వేవెల్ పథకముల్లో అనుకొన్నవారందరూ సిమ్లా సమావేశము విఫలమైనందుకు నిరాశపడలేదు" అని రఫీ అహమ్మద్ కిద్వాయి ఆలిండియా రేడియో విలేకరి కలుసుకొని ప్రశ్నించగా చెప్పినారు ఆయన ఇంకా ఈ విధముగా కూడా చెప్పినారు "సిమ్లా సమావేశ జయాపజయాలు తిన్నా యిష్టము మీది ఆధారపడునని కాంగ్రెసు నాయకులకు తెలిసి ఉన్నట్లయితే ఈ సిమ్లా సమావేశములో సాగ్గా నడవాలని అంగీకరించి ఉండెవారు కారని నా అభిప్రాయము కవున్సిలులో ముస్లిం స్థానాలకు ముస్లింలీగువారు మాత్రమే ఉండవలెననే తిన్నా పట్టదలను తిరస్కరించినందుకు కాంగ్రెసువారిని నేను మెచ్చుకొంటున్నాను ముగల్మారు లందరికిన్నీ ముస్లింలీగు ఒక్కటే ప్రతినిధిగా ఉన్న సంస్థ అని భావించుకోవడానికి సమర్థ వాదాలియూకర్ ఆలీఖాన్ వ్రాసినట్టుగా కాంగ్రెసులో ఉన్న ముస్లింలీగు వారిసంఖ్యను బట్టే వీరు కాకుండా ఉంది ఆ అంశము అయినా సరే అయినప్పటికీ కాంగ్రెసు స్థలములో ఉన్న ముస్లిం లసంఖ్యలో సగము ఉంది అయినా ముస్లింలీగు మన్నించరని నేను అనుకొంటున్నాను ముసల్మానులలో నూటికి 90 మంది ప్రాతినిధ్యము ముస్లింలీగుకు అని చెప్పినా ప్రకటించినాడు ఇందుకు ఉపన్యాసకులను ఉదాహరణగా చెప్పుకొన్నాడు ఈ అభిప్రాయాన్ని విని ఫ్రాస్ట్రేటు వారు మన్నించినారు

ఇ పి రాష్ట్రములో (యు పి) కూడా ఆయన చెప్పిన దానికి విరుద్ధముగానే ఉంది ఈ రాష్ట్రపు ముస్లిం నియోజకవర్గములకు కిందట పారణ యెన్నికలు అయిపోయిన తర్వాత 7 మాస్లీగు ఉపఎన్నికలు జరిగినవి ఒక్క నియోజకస్థానముతో ముస్లింలీగు అభ్యర్థికి వారిని లేదని ముస్లింలీగు [illegible] వారు ప్రచారి నారు ఆ స్థానమునకు లోకాంగ్రెసు ముస్లిం ఏ మియూ పోటీ ఎన్నికలేకుండా [illegible] ధ్యుపయినాడు ఇంకొక నియోజకవర్గములో ముస్లింలీగు అభ్యర్థి కాంగ్రెసు ముస్లిం అభ్యర్థితో పోటీపడి [illegible] పోయినారు మూడో నియోజకవర్గము కాంగ్రెసువారి [illegible] ఇంకేమైనా గెంటు అభ్యర్థి వచ్చినాడ ముస్లింలీగు అభ్యర్థి బలములో అభ్యర్థిత్వాన్ని వదులుకొన్నాడు [illegible] నాల్గు నియోజకవర్గాలలో ఈ ముస్లిం [illegible] అభ్యర్థులు పెద్ద మెజారిటీతో శాసనసభా భ్యులయినారు ఐతే కాంగ్రెసు అభ్యర్థి ఎనన్నూ [illegible] యాభై [illegible] వచ్చినవి

గ్వాలియర్ జాతీయ పత్రిక నిలుపుదల

గ్వాలియర్, జూలై 1 [illegible] జాతీయ పత్రిక [illegible] ప్రసురణ [illegible] బడింది ప్రచురణకు పూర్వము వ్యాసములన్నిటిని న్యాయస్థానానికి పరిశీలనకు సమర్పించి [illegible] గ్వాలియర్ పాలనా [illegible] లక్షణము [illegible] విషయము [illegible] 7 తేదీ [illegible] తీసుకొని [illegible] వుండిరి (అ ప్రె)

మిగతావారి విడుదల

(1 వ పేజీ తరువాయి)

[illegible] ఇండియా [illegible] కార్యదర్శి యగు [illegible] యిలా అన్నారు - [illegible] ఇండియా [illegible] కొంత వరకు ఎక్కువమంది ప్రముఖులైన రాజకీయ నిర్బంధితులను విడుదల చేయడమే చాలా పెద్దమెట్టు మిగిలిన యితర రాజకీయ ఖైదీలను కూడా త్వరలోనే విడుదల చేయాలి వారిని ఇంకా డెయిలులో ఉంచుటయందు అర్థములేదు ముస్లింలీగుతో 'దేబాబిప్రాయము కాంగ్రెసుకు మాత్రమే ఉన్నదనియు, ఇది వరలో ఊహించారు కాని, దేశంలోని అన్ని పార్టీలతోను ముస్లింలీగు ప్రతిపక్షించుచున్నదని యిప్పుడు స్పష్టమగుచున్నది అదను ఎంతత్వరగా వీరిని విడుదలచేసిన అంత మంచిది ఇందువల్ల పంజాబుప్రభుత్వంవారికి పంజాబీల సద్భావము విశేషంగా లభింపగలదు ప్రధాని మాలిక్ ఖిజర్ హయాత్ ఖాను రాజకీయఖైదీలను విడుదలచేసినయెడల తన నాయకత్వమున యేర్పడిన పంజాబుప్రభుత్వము అభివృద్ధి నిరోధకమైనదని మాట మాటకి గావింపబడుచున్న ఆరోపణ అసత్యమని నిరూపించినవాడగును' అని ముకుందలాల్ పూరీగారు నుడువుచున్నారు (అ ప్రె)

ముస్లింలీగుకు యు.పి.లో బలంలేదు

కిద్వాయి ప్రకటన

అలహాబాద్, జూలై 15 "భారతీయాశేయాల విషయములో బ్రిటిషు వైఖరి మారిందని వేవెల్ పథకముల్లో అనుకొన్నవారందరూ సిమ్లా సమావేశము విఫలమైనందుకు నిరాశపడలేదు" అని రఫీ అహమ్మద్ కిద్వాయి ఆలిండియా రేడియో విలేకరి కలుసుకొని ప్రశ్నించగా చెప్పినారు ఆయన ఇంకా ఈ విధముగా కూడా చెప్పినారు "సిమ్లా సమావేశ జయాపజయాలు తిన్నా యిష్టము మీది ఆధారపడునని కాంగ్రెసు నాయకులకు తెలిసి ఉన్నట్లయితే ఈ సిమ్లా సమావేశములో సాగ్గా నడవాలని అంగీకరించి ఉండెవారు కారని నా అభిప్రాయము కవున్సిలులో ముస్లిం స్థానాలకు ముస్లింలీగువారు మాత్రమే ఉండవలెననే తిన్నా పట్టదలను తిరస్కరించినందుకు కాంగ్రెసువారిని నేను మెచ్చుకొంటున్నాను ముగల్మారులందరికిన్నీ ముస్లింలీగు ఒక్కటే ప్రతినిధిగా ఉన్న సంస్థ అని భావించుకోడానికి సమర్థ వాదాలియూకర్ ఆలీఖాన్ వ్రాసినట్టుగా కాంగ్రెసులో ఉన్న ముస్లింలీగు వారిసంఖ్యను బట్టే వీరు కాకుండా ఉంది ఆ అంశము అయినా సరే అయినప్పటికీ కాంగ్రెసు స్థలములో ఉన్న ముస్లిం లసంఖ్యలో సగము ఉంది అయినా ముస్లింలీగు మన్నించరని నేను అనుకొంటున్నాను ముసల్మానులలో నూటికి 90 మంది ప్రాతినిధ్యము ముస్లింలీగుకు అని చెప్పినా ప్రకటించినాడు ఇందుకు ఉపన్యాసకులను ఉదాహరణగా చెప్పుకొన్నాడు ఈ అభిప్రాయాన్ని విని ఫ్రాస్ట్రేటు వారు మన్నించినారు

ఇ పి రాష్ట్రములో (యు పి) కూడా ఆయన చెప్పిన దానికి విరుద్ధముగానే ఉంది ఈ రాష్ట్రపు ముస్లిం నియోజకవర్గములకు కిందట పారణ యెన్నికలు అయిపోయిన తర్వాత 7 మాస్లీగు ఉపఎన్నికలు జరిగినవి ఒక్క నియోజకస్థానముతో ముస్లింలీగు అభ్యర్థికి వారిని లేదని ముస్లింలీగు [illegible] వారు ప్రచారి నారు ఆ స్థానమునకు లోకాంగ్రెసు ముస్లిం ఏ మియూ పోటీ ఎన్నికలేకుండా [illegible] ధ్యుపయినాడు ఇంకొక నియోజకవర్గములో ముస్లింలీగు అభ్యర్థి కాంగ్రెసు ముస్లిం అభ్యర్థితో పోటీపడి [illegible] పోయినారు మూడో నియోజకవర్గము కాంగ్రెసువారి [illegible] ఇంకేమైనా గెంటు అభ్యర్థి వచ్చినాడ ముస్లింలీగు అభ్యర్థి బలములో అభ్యర్థిత్వాన్ని వదులుకొన్నాడు [illegible] నాల్గు నియోజకవర్గాలలో ఈ ముస్లిం [illegible] అభ్యర్థులు పెద్ద మెజారిటీతో శాసనసభా భ్యులయినారు ఐతే కాంగ్రెసు అభ్యర్థి ఎనన్నూ [illegible] యాభై [illegible] వచ్చినవి

డా॥ టెండూల్కర్ విడుదల

మహాత్ముని సంతసం

బెల్గాం, జూలై 16 5 ఏండ్లనుండి నిర్బంధంలోవున్న డా॥ వి [illegible] టెండూల్కర్‌గారిని శనివారమునాడు బెల్గాం సెంట్రల్ జెయిలునుండి విడుదలచేసిరి టెండూల్కర్‌గారి విడుదలకు సంతోషము వెలిబుచ్చుచు గాంధిమహాత్ముడు బెల్గాంనుండి ఆయనకు తంతివార్త పంపినారు (అ ప్రె)

706 సెక్యూరిటీ ఖైదీల విడుదల

కలకత్తా, జూలై 16 'బంగాలుకు బెంగాల్ ప్రభుత్వమువారు 706 మంది సెక్యూరిటీ ఖైదీలను విడుదలచేసియున్నారు వీరిలో జూలై 1 జూలై 8 తేదీల మధ్య 45 మంది విడుదలకాబడిరి' అని బెంగాల్ ప్రభుత్వంవారు ప్రకటించియున్నారు (అ ప్రె)

కాశీ చెరసాలనుండి 39 మంది విడుదల

కాశీ, జూలై 16 ఆగస్టు అల్లరుల సందర్భమున కిరెయిసు చేయబడిన 39 మంది రాజకీయ ఖైదీలు నిన్న రాత్రి కాశీ సెంట్రల్ జెయిలునుండి విడుదలయైరి 42 మందిని విడుదలచేయు ఉత్తరువును ప్రభుత్వమువారు గాంధిమహాత్ముని కాశీ పర్యటనకు కిందటనే జారీచేసిరి వీరిలో ఒకడు యిదివరకే పెరోలుపై విడుదల చేయబడెను తిక్కినవారి నందరిని విడుదల చేసిరి (అ ప్రె)

ఆగ్రా జెయిలులో 17 మంది మాత్రమే ఉన్నారు

ఆగ్రా, జూలై 14 ఆగ్రా సెంట్రల్ జెయిలులో ప్రజాప్రతినిధి వారుగా డా॥ రామమనోహర్ లోహియా గారలతో సహా యిప్పుడు 17 మంది సెక్యూరిటీ ఖైదీలు మాత్రమే వున్నారని తెలియవస్తున్నది తక్కినవారి నందరిని విడుదల చేసిరి (అ ప్రె)

కందులు పెసల అధ్యుకం

ఏలూరు, జూలై 14 పశ్చిమగోదావరి మర్చంట్స్ ఎసోసియేషన్ అధ్యక్షుడు వీ నారాయణ [illegible] ఇలా ప్రకటిస్తున్నారు

[illegible] ప్రకారం [illegible] ఆదేశాలు [illegible] ఆధారంగా [illegible] 600 బస్తాలు [illegible] 700 బస్తాలు పెసలు [illegible] నిలవచేసుకొనవలసి ఎవరూ [illegible] వర్తకులు [illegible] [illegible] ఇవ్వడం [illegible] ఆదేశాలు [illegible] విషయం [illegible] ప్రజలకు [illegible] న్యాయం [illegible]

పట్టణ వార్తలు

టి. ప్రకాశంగారు

మదరాసు, జూలై 17 శ్రీ టి ప్రకాశంగారు ప్రకాశంపంతులుగారు రేపు మదరాసు ఎక్స్‌ప్రెసులో బెజవాడకు వెళ్లి ఎక్స్‌ప్రెసులో బెజవాడకు వెళ్లిరానున్నారు, నేతి సుబ్రహ్మణ్యం, వి యస్ శర్మ, శ్రీనివాసరావు (చిత్తూరు) మున్నగు వారు వారిని సాగనంపిరి. ప్రకాశంగారు రేపు సాయంకాలం ప్యాసింజరులో తిరిగి వత్తురు

రాష్ట్రాలలో మంత్రివర్గం తప్పక ఏర్పడగలదనియు, అదియు త్వరలోనే జరుగ గలదనియు, ప్రకాశం పంతులు మా ప్రతినిధితో ప్రసంగించుచు దెలిపిరి

సి. రాజగోపాలాచారిగారు నిన్నటినుండి పంతులుగారి విడుదలకు సంతోషం వెలిబుచ్చుచు లేఖ వ్రాసిరి

కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ

మదరాసు కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ సమావేశము యీ నెల 29 వ తేదీన జరుగునని తెలియుచున్నది కర్నూలు త్వరలో ప్రకటన చేయనున్నారు

దేశభక్తుని ఉపన్యాసం

మదరాసు జిల్లాకాంగ్రెసు అసెంబ్లీ యాజమాన్యమున 18 వ తేదీ సాయంకాలం 6-30 గం॥ సౌందర్యమహాలులో బహిరంగసభ జరుగును దేశభక్త వెంకటప్పయ్యపంతులుగారు రాజకీయ పరిస్థితుల గూర్చి ఉపన్యసింతురు శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారు అధ్యక్షత వహింతురు

ఉద్యోగుల మార్పులు

[illegible] ఇ ముత్తిరులాంకిగారు, రెజవాడ ఎస్టేట్సులాండు ఆఫీసు డిస్ట్రికట్ కలెక్టరుగ వి సుబ్రహ్మణ్యంగారి స్థానే నియమింపబడిరి

ఎన్ కృష్ణస్వామిగారు, గ్రామోద్యోగుల శిక్షణ తరగతి స్పెషలు ఆఫీసరుగ నియమింపబడిరి.

అసభ్య రాతలు

'రాజేశ్వరి'పై కేసు

మదరాసు, జూలై 17 తమిళ పత్రికలలో నీమాతారలనుగూర్చి, కొందరు వ్యక్తులనుగూర్చి చాల అసభ్యపు అవినీతికరమగు వ్రాతలు ఎక్కువగా ప్రచురింపబడుచున్నందున ప్రభుత్వంవారు అట్టి వారిపై కేసులు చేయదలచుచున్నారు

సాలంకోటలో వెలువడు 'రాజేశ్వరి' అను వారపత్రికపై అసభ్యవ్రాతలకుగాను శిక్షించుటకు కేసు దాఖలుచేయ నిశ్చయించిరి

చిత్తూరు అడ్వొకేటు

చిత్తూరు అడ్వొకేట్ డి శ్రీనివాస అయ్యంగారికి 1942 ఆగస్టులో శిక్షపడ్డాక శిక్ష వ్యవధిలోగ జరగనుంటేవరి నిన్న మద్రాసు హైకోర్టువారు తీర్పుచెప్పారు

ఏ. ఆర్. పి. ఉద్యోగుల కేసు అపీలు

శిక్షలు ఖాయమైనవి

మదరాసు, జూలై 16 ఏ ఆర్. పి. పోజన శాలలకు కలితిచ్చియ్యని సప్లయి చేయుచు తిద్వారా ప్రభుత్వాన్ని మోసగించాలని సేసు [illegible] రాజధాని ప్రధాన మేజిస్ట్రేటుచే 18 మాసములు శిక్ష విధింపబడిన శ్రీ యస్ కృష్ణన్ (మాజీ సెల్ వార్డెన్) విశ్వనాథరావు, యస్ సి పిచ్చయ్య అను వారి శిక్షలను మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు యీ దినం అపీలులో తీర్పు చెప్తూ ఖాయపరచిరి నాల్గవ అప్పెలెంటు శ్రీ సుబ్రహ్మణ్యం (సెక్రటరీ అసిస్టెంటు చీఫ్ వార్డెన్) నిర్దోషి యని పరిగణింపబడెను.

నాయకత్రయ సభా ప్రారంభం

అనేక సమస్యలపై చర్చ

బ్రిస్టల్, జూలై 16 బ్రిటిషు ప్రధాని చర్చిలు అమెరికా అధ్యక్షుడు ట్రూ

కుష్ఠు వ్యాధి

చేసికొన్న భార్య, కన్నబిడ్డలు గూడ అసహ్యించుకున్నారు

తన కిక నయముకాదని అతడు అధైర్యపడ్డాడు

భ్రమరమారి లేహ్యము తనపాలిటికి "మృత్యుంజయమంత్రశక్తి"అయినది

మానవుని జీవితము దుఃఖమయ మైనప్పి బ్రతుకు నిరర్థక మనిపించు వ్యాధులలో "కుష్ఠు" ఒకటి కాని ఈ భయంకర వ్యాధికి సరియైన చికిత్స తెలిసికొనలేక లక్షలకొలది ప్రజలు అనవసరముగా బాధపడుచున్నారు. ఒకరోగి తన అనుభవమును యే విధముగా చెపుచున్నాడో, అతని మాటు చూడుడు.

"నన్ను బాధించు కుష్ఠురోగము మహాభయంకరమైనది" అని అనెడు వ్రాయి యున్నాడ "ఈ వ్యాధి కుదురుట ఏ మీ నమ్మకము లేదు. నా వ్యాధి కుదుర్చుటకు శ్రీ పరమేశ్వరుడే దిగివచ్చి తప్ప అన్యులకు సాధ్యము కాదని నే నెరుగుదును నన్ను చూచుటకు నా పుత్రకళత్రమిత్రాదులుకూడ ఏహ్యమైనారు నా గతి అన్ని విధముల నీచమైనది నాకొకమిత్రుడు కొంత ధన మిచ్చి భ్రమరమారి పుచ్చుకోమని నొక్కి చెప్పెను భ్రమరమారి లేహ్యము, అరఖు, తైలము, నెలలుకొని సేవించితిని పదినెలలకు సరికి నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడనైతిని నా కిప్పు డెట్టి రోగము లేదు రోగభీతియు కూడా లేదు భ్రమరమారి 'మహామృత్యుంజయమంత్రశక్తివంటిది నని నాకు విశ్వాసము"

(సం) శ్రీగోవిందచౌదరి, కలకత్తా

కుష్ఠువ్యాధి నివారణకు దిగువ ఫార్మసీ వారితో సంప్రదించుడు

రాజవైద్య బి. యస్. రావుగారి

గంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ

బరంపురం.

ఘనసారచందిని

ఎరుపు పసిమి తెలుపుగల శగలు, మూత్రపుమంట, తీవ్ర మనుమవ్యాధులకు వజ్రాయుధం అనుపానమునకు చందిని ఖర్తదునహా రెట్టు డు 2-8 పోస్టేజి 0-10-0. పి శ్రీ ఏ అండ్ కంపెనీ, పెరిదేవి, నెల్లూరుజిల్లా

జిల్లా ఏజంట్లు కావలెను

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd.

[Incorporated in India]

Head Office
Bombay Mutual Building, Fort, Bombay

NOTICE IS HEREBY GIVEN that the Ordinary General Meeting of the Members of the Bombay Mutual Life Assurance Society Ltd, will be held at the Registered Office of the Society, Bombay Mutual Building, Bombay on Saturday the 4th day of August 1945 at 4-30 p m (S T) for transacting the following business —

1 To receive and adopt the Report of the Directors and the Audited Revenue Account and the Balance Sheet for the year ending 31st December 1944
2 To elect two Directors in place of those who retire but are eligible for re-election
3 To appoint Auditors for the current year and to fix their remuneration

By order of the Board
T C KAPUR,
Manager

Bombay, 7th July 1945

N B—A copy of the Annual Report and Accounts will be sent on application

వేలము అమ్మకము

మంచిస్థితిలో వున్నవి 12 యినుప రైల్వే రెయిల్సు, 12 సెకండ్ హ్యాండ్ 400 సి. పి. పెట్రోమాక్సులైట్లు యీనెల 30 వ తేది మ॥ 2 గంలకు పంచాయితీబోర్డు ఆఫీసులో, దిగువ సంతకముచేసినవారిచేగాని లేదా వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగవేలములో అమ్మబడును

యెగ్జిక్యూటివు ఆఫీసరు,
పంచాయతీబోర్డు ఆఫీసు, ఆత్మకూరు,
కర్నూలుజిల్లా, 8-7-1945

బెజవాడ పుష్కరము ప్రదర్శనశాలలో దొరుకును



ఎక్కువ సరుకు కావలసినవారు ఈ దిగువ ఎడ్రెసున వ్రాయగలరు.

గలియకోట్ వాల అండ్ కంపెనీ,
యెండూరు వీరయ్యవీధి, బెజవాడ

ఇద్దరి మహాత్ముల అస్తమయము

(శ్రీ కొండా వేంకటప్పయ్యపంతులు)

ఒకపక్షము తిరిగేలోపల ఇద్దరు మహాత్ములు ఆంధ్రదేశములో అస్తమించినారు ఒకరు గోదావరితీరాన కొవ్వూరులో - చెన్నాప్రగడ భానుమూర్తిగారు, రెండవవారు మచిలీపట్నం వాస్తవ్యులు ముట్నూరి కృష్ణరావుగారు

శ్రీ భానుమూర్తిగారు

భానుమూర్తిగారు బందరు నోబుల్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి ఆతరువాత మద్రాసు గవర్నమెంటువారి తెలుగు 'ట్రాన్సులేటరు'గా పనిచేసినారు

ఆయన అధ్యాపకుడుగాఉన్న రోజులలో విద్యార్థులందరూ ఆయన్ను ఎంతో గౌరవించెవారు ప్రేమించేవారు ఒక్క విద్యార్థులేమిటి ఆయనతో పరిచయము అయిన ప్రతివారూ ఆయన్ను గౌరవించేవారు ఆయన జనరంజకుడు.

ఆయన ట్రాన్సులేటరుగా ఉన్నరోజులలో అసహాయోద్యమము విజృంభించింది అప్పుడు తెలుగు కాంగ్రెసు నాయకుల ఉపన్యాసాల భాషాంతరీకరణములో కొన్ని విషమఘటనలను ఆయన ఎదుర్కొనవలసి వచ్చినది ఆయన లక్ష్యములైన సత్యాన్ని న్యాయపథాన్ని లవలేశమూ జవదాటకుండా నిర్వహించినాడు. ఆయన కళాశాలలో అధ్యాపకుడుగా ఉన్నకాలములో జాతీయోద్యమము అంటే ఎంతో ఆదరంతో ఉండేవాడు ఆయన తెలుగు విద్వాంసుడు అనేక పద్యకావ్యములు చేసినాడు ఆ కావ్యములలో జాతీయము ఉట్టిపడుతూ ఉండి. వాటిని అందరూ మెచ్చుకొనేవారు పిందుపిజ్ఞానమూ నాగరకతా అన్నిటికన్న మిన్న అని భావించినాడు. మత విషయాలలో ఆయన ఉదారుడు నిరాడంబరుడు పింఛన్ పుచ్చుకొన్న తరువాత వైరాగ్యము హెచ్చింది వాన ప్రస్థాశ్రమ జీవనము చేయదలచినాడు

ఆయన కుటుంబమువారి నందరినీ వదిలిపెట్టి కొవ్వూరులో ఒక ప్రశాంత ప్రదేశములో ఒక చిన్నకుటీరము వేసుకొని అక్కడ నివసించుట మొదలుపెట్టినాడు ఏకాంతవాసము ఆయనే అన్నిపనులూ చేసుకొనేవాడు స్వయముగా వండుకొనేవాడు ఆవిరిమీద బియ్యము- పప్పూ కాయగూరలూ ఉడికించుకొనేవాడు ఉప్పుగానీ ఏవిధమయిన రసద్రవ్యములు (మెంతులు ఆవాలు మొదలయినవి) గానీ వాడేవాడుకాడు చిప్పిడిగాండాండే పదార్థాలు తినసాగినాడు

ఆయన నా సహాధ్యాయి నా కర్తవ్యం తాప్తుడు ఒకమాసము కిందటనే ఆయన చూచినాను అప్పుడాయన మానసికముగానూ దైహికముగానూ మంచి ధైర్యములో ఉన్నాడు ఆయన వయస్సు 77 సం॥ రాలు బ్రహ్మసూత్రములు చదువుతున్నాడు అక్కడ ఆయన ఉండడము నుంచి ఆప్రాంతము అంతా పవిత్రమైనట్లుగా అక్కడివారు భావించినారు ఆయనతో స్నేహము చేయడమే మహాభాగ్యముగా ఎంచుకొన్నారు. వారికి సాధుజీవనము - మహాపేథాసంపన్నులు

ఈనెల 2 తేదీ గోదావరినదిలో స్నానముచేస్తూ ఉండగా ఆ రాత్రుగా మునిగిపోయినాడన్న విషాదవార్తకు దద్దరిల్లిపోయినాను

శ్రీ కృష్ణరావుగారు

ముట్నూరి కృష్ణారావుగారు కొప్పజూని, ఉదాత్తమయిన విగ్రహము తేజస్సంపన్నులైన రూపము, జగత్ప్రసిద్ధి మయిన మచిలీపట్నము మేధాత్రియము అయిన కోపల్లె హనుమంతరావు- గారు భగరాజు పట్టాభి సీతారామయ్య- ముట్నూరి కృష్ణారావు గారలలో కోపల్లె హనుమంతరావుగారు జీవితి పరిపాక సమయములో మరణించినారు. ఆయనతలపెట్టిన జాతీయ కళాశాల ఒక రూపము దాలించకపూర్వమే పోయినాడు

ఆ జాతీయ కళాశాల స్థాపనములో కృష్ణారావుగారున్నూ పాలు గొన్నారు అయితే అంతకు పూర్వమే 1905 వ సంవత్సరములోనే కృష్ణా పత్రిక సంపాదకత్వ్యము వహించినారు ఆయనసామర్థ్యము పత్రికా నిర్వహణ యాపారాల్లో బిరిసిందు ఆంధ్రులు ఆత్మగౌరవపత్రిక లయిందు తెలుగు చదువరు లందరూ ఆయనను మెచ్చుకొన్నారు దేవ్యనియమాలు నానిన సర్వోగ్రాపకూ ఆయనలేకనిని ఉపయోగించినారు ఆయన - వారి దోషములు భాషాశైలి మనకము గా చాలా స్పష్టి ఆయుం 1930 దశాబ్దములో పోల్లంఘోద్యమములో పాల్గొన్నారు కారాగారవాసము చేసినారు.

ఆయనకు సంతానము లేకపోయినందువల్ల కొని పరిచయము ఆ వ్యక్తి జీవితము వరకూ—వల సంస్థలకు—ఆ ఆస్తి కు ప్రయోజనముగా వదిలినారు

ఆయన ఎప్పుడూ ఆంధ్రులకు తీరనిలోటు వచ్చినది

'సిమ్లాసభ వైఫల్యం- అదొక సవాల్'

కార్పొరేషను స్వాగతపత్రానికి కొండా వెంకటప్పయ్యగారి సమాధానం

చెన్నపురి, జూలై 17 "కాంగ్రెసు సంపూర్ణ సహకారం చేయజూచినా, లీగు కలిసిరాలేదని వైస్రాయి వేవెల్ సిమ్లాసభ విఫలమైందనటం భారతీయుల కొక సవాల్ మూడువంతుల ప్రజలు కలిసి వస్తూంటే, వారి సహాయం తృణీకరించి ముందుకు పోకపోవటం కన్న అన్యాయం మరొకటలేదు ఆ సవాలుకు ప్రతిగా మనం త్వరలో దేశానికి స్వరాజ్యం సాధించుకోవలెను" అని దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు నిన్న సాయంత్రం మద్రాసు కార్పొరేషనువారిచ్చిన సన్మానపత్రానికి సమాధానంగా చెప్పారు (సన్మానపత్రం, వెంకటప్పయ్య పంతులుగారి సమాధాన వివరాలూ జూలై 17 వ తేదీ ఆంధ్ర పత్రికలో ప్రచురితమైనవి)

వెంకటప్పయ్య పంతులుగారు కార్పొరేషను ప్రాంగణంలోకి రావటంతోనే మేయరు రాధాకృష్ణ పిళ్లెగారు కౌన్సిలర్లతో సహా ఎదుర్కోలు వెళ్లి పుష్పమాలాలంకృతులు చేసి లోపలికి తీసుకువెళ్లారు అనంతరం సన్మానపత్రం చదివి మేయరు రజత పేటికతో సహా దాన్ని దేశభక్తునకు అందచేశారు చదవకు కార్పొరేషను కమిషనరు హాజరుకాలేదు అనంతరం పంతులుగారికి సభ్యులను మేయరు ఎరుక చేశారు శ్రీ ప్రకాశం, శ్రీ వి వి గిరి, డి వి రామస్వామి, పురం ప్రకాశరావు, లక్ష్మీపతి దంపతులు, గుంటూరు నరసింహారావు మున్నగువారు సభకు వచ్చారు పరస్పరాభివందనానంతరం సభ ముగిసింది

దేశభక్తునకు విందు

దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు గారికి మదరాసు పెద్దలు పలువురు సన్మాన సంఘంగా యేర్పడి సోమవారం రాత్రి మహాజన సభామందిరమున చేసిన విందునకు సుమారు 80 మంది అతిథులు వచ్చిరి అమ్ముస్వామినాథనుగారు అధ్యక్షత వహించి, పంతులుగారికి స్వాగత మొసంగి వయోవృద్ధులు దేశసేవానిరతులునూ రాక మదరాసువాసు లందరికిని ఉత్సాహమును స్థైర్యమును గొల్పుచున్న దనిరి తాను మొట్టమొదట మదరాసు వచ్చినపుడు తన భర్తతోగూడ ముందుగ ప్రకాశంగారి దగ్గిరికి వెళ్లియుంటిమనియు, అట్టి చిరకాల మిత్రులను ప్రకాశంగారికిగూడ స్వాగతమిచ్చి వారు విడుదలయి వచ్చిన వారం రోజులకుండి నగరంలో తిరిగి ఉత్సాహం చెలరేగినదనియు చెప్పిరి కాని సిమ్లాసభ విఫలమగుటయు, వేరొకసారి కాంగ్రెసు మోసపోయిందనియు, అయినా కాంగ్రెసు యీ రాయబారాలందు చాల గౌరవప్రదంగా మెలగిందని చెప్పిరి

వెంకటప్పయ్యపంతులుగారు కృతజ్ఞత తెల్పుచు, తా మీనగరంలో ఆదిని బారిస్టరు స్వామినాథనుగారితో కలసి ఒక మిత్రుడు క్రైస్తవుడ నవకుండా వారించి గల్గితిమనియు, ఆ మిత్రుని భార్యయు పలువురు పెద్దలు తననింతగా గౌరవించుటకు తగనేమో నని యు పరికిరి సిమ్లాసభను గూర్చి తెల్పుచు విఫలమయినా గూడ కాంగ్రెసు పెద్దలు ప్రభుత్వానికి సహకారమే చేస్తామని ప్రకటించిరనిరి (ప్రకాశంగారు —పూర్తి సహకారం) "అవును పూర్తి సహకారమే కావచ్చును. కాని యింకోసారి మోసపోకుండా చూసుకోవాలి" దిన్నా పటుకపడి తగ్గించడానికి ముస్లిములు ఎక్కువ కూడ దీసుకోవాలని, ప్రజలు కాంగ్రెసుకి ఎక్కువ సహాయం చేయాలని హెచ్చరించిరి

కె వేంకటస్వామి నాయుడుగారు, ఆతిథేయుల తరఫున అతిథులందరికి వందనము లర్పించుటతో సభ ముగిసెను

జిన్నాది పిడివాదం

బెజవాడ గోపాలరెడ్డిగారి ఖండన

గుంటూరు, జులయి 15 "జిన్నా నాహెబ్ వల్ల రాజకీయంగా ముందు నడిక ఆగిపోవునిందేనా దేశంలో ముస్లిములకు తానే నాయకుడన్న జిన్నాగారివాదం ఎవరూ ఒప్పుకోరు లార్డ్ కేవల్ న్యాయంతో న్యాయబద్ధంగా పనియాందుకు నిరాకరించలేదు బ్రిటిష్ ప్రభుత్వంవారికి భారత స్వాతంత్ర్యం ఇచ్చే యిష్టంలేదు ఎల్లప్పుడూ హామీపెట్టి వల్ల ప్రజలు మోసపోయిందనే" పండిత గోపాలరెడ్డిగారు నిన్న ఈ యంత్రం గుంటూరు పట్టణ కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యాలయం ప్రవేశోత్సవ సందర్భమున ఉపన్యసించారు

అంతకుముందు కాంగ్రెసు ప్రముఖులు కుందా పర్వతేశ్వరశాస్త్రిగారు జాతీయ పతాకం ఎగురవేశారు యీపతాకం భారతదేశ జాతీయచిహ్నము చిహ్నమిది, దానికి ఎంతో త్యాగానికి నా ఎగిరినవలె నని హెచ్చరించారు

పండిత గోపాలరెడ్డిగారు ఉపన్యాసక్రమంలో కాంగ్రెస్ ఉద్యమాలకు గుంటూరు పట్టణ ప్రజల్ శౌర్యపరిక్రమ చూపించారు

సభ ముగ్ధమనోహరంగా ముగిసినది

రాష్ట్రవార్తలు

టెక్కలి

సోంపేటలోని బర్మా కాందిశీకులకు 3 నెలలకుంటే ప్రభుత్వంవారు సహాయం మానివేయుటకు అయిష్టం వెలిబుచ్చుతూ పి టి నాయుడుగారి అధ్యక్షతన జరిగిన బర్మా కాందిశీకుల బహిరంగసభలో తీర్మానించారు పనిలేక పలువురు పస్తుంటున్నారని, ప్రభుత్వంవారు సోంపేట లేబర్ ఆఫీసరు కల్పిస్తున్న కలతల వైనం విచారించవలెనని తీర్మానంలో ప్రస్తావించారు

కర్నూలు

కిరసనాయిలు వర్తకుల జులుమానా తగ్గింపువార్త ఆంధ్రపత్రిక 11 తేదీ 4 పేజీలో జె హరిరావు, మద్దూ నాగప్పగార్లు సాక్షులని పేర్కొన బడటానికి, పొరబాటున ముద్దాయిలలో చేర్చబడినారు. సవరించి చదువుకోవలెను

రామచంద్రపురం

రామచంద్రపురం కళా భారతి సభ్యులు ఎరికి సుబ్బరాయశర్మగారి అధ్యక్షతన సమావేశమై ఆ సంస్థకు సంబంధించిన విషయాలు ఆలోచించారు.

గుంటూరు

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసువారు జులై 7 న మాగంటి బాపినీడుగారిని జనాబ్ షేక్ హస్సాముద్దీన్ గారిని సత్కరించారు

గుంటూరు పురపాలక సంఘంవారు 14 న అత్యవసర సమావేశంలో లేడీ హార్డింగ్ కళాశాల క్రొత్త భవనంలకు ప్లానులు ఎట్టి మేట్లు ఆమోదించారు 26 న రానున్న డాక్టరు అలగప్ప చెట్టియార్ గారిని సన్మానించ నిశ్చయించారు

ఏలూరు

ఏలూరు మ్యునిసిపల్ హైస్కూలులో కొంతభాగం ఏ ఆర్ లేడ్డీ మ్యునిసిపల్ కాలేజి నివేశనంకోసం ఇచ్చివేసినందున మూడవఫారం సహా కింది తరగతులు పక్కనే బాబాలో తరగతులు నడుస్తున్న భవనాలలోకి మార్చవలెనని మ్యునిసిపల్ కౌన్సిల్‌వారు తీర్మానించియున్నారు, కాని డివిజనల్ ఇన్‌స్పెక్టరు పరిశీలించి అంగీకరించలేదు హైస్కూలు ఆవరణలోనే కడుపున్న 8 గదులలోను, వేరేపాకలలోను సాగించవలెనని అంతవరకు షిఫ్ట్ సిస్టం పెట్టవలెనని నిర్ణయమైనది

మదనపల్లి

పోలీసువారు 12, 13 లలో లక్ష్మీకాంతనిధి సుమాస్తాగా పనిచేస్తున్న దొంతి సీతారామయ్య శెట్టిగారి ఇల్లు సోదాచేసి వారిని ఎరెస్టుచేశారు కొరిచెగంగడు అనేవాని ఇల్లు సోదాచేసి వానిని కూడ ఎరెస్టుచేశారు లోగడ ఈఊరిలో చోరీపోయిన సొత్తు వీరిద్దరి ఇళ్ళలోను దొరికినది. ఉభయులు రిమాండులో నున్నారు

శ్రీకాకుళం

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు ప్రముఖులు గరిమెళ్ళ వేంకటరమణమూర్తి మలి పెద్ద కృష్ణమూర్తి, జైలునుంచి విడుదలై వచ్చిన సందర్భమున దూళిపేటను వద్ది ప్రజలు స్వాగతం చేశారు

పేరాల

పేరాల చేనేత యువసంఘంవారు 12 న చేబ్రోలు కోటేశ్వరరావుగారి అధ్యక్షతన చేసిన సభలో చేనేత వస్త్ర కంట్రోలు విధానం ఖండిస్తూ తీర్మానించారు

అనకాపల్లి

అనకాపల్లి ఎల్యూమినియం పనివారల వార్షికసభ 9 న శ్రీ గోవిందరావుగారి అధ్యక్షతన జరిగినది మాజేం సన్యాసిగారు అధ్యక్షులుగను, వంకా సింహాచలంగారు కార్యదర్శిగను మరి 5 సరు సభ్యులుగను ఎన్నికలు జరిగినవి

కొ॥ లక్ష్మణరాయ 22-వ వర్ధంతి

గుంటూరు, జూలై 14 శ్రీ వల్లంపల్లి సోమశేఖరశర్మగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం బ్రహ్మమందిరంలో అభ్యుదయ రచయితల సంఘంవారు, నవ్య సాహిత్యపరిషత్తువారును స్వర్గీయ కొమర్రాజు లక్ష్మణరాయ 22-వ వర్ధంతిని చేశారు

సభాధ్యక్షుడు, శ్రీ లక్ష్మణరావుగారి స్థానవ్యాఖ్యానము సరించి, సాహిత్య కృషిని గురించి దీర్ఘంగా ఉపన్యసించారు తెలికిచర్ల వేంకటరత్నం, డి కృష్ణశర్మ, పి శివయ్య మున్నగువారు లక్ష్మణరావు గారి వితివిశేషములు వర్ణించారు

నోటీసు

కాకినాడ మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటీలో లోయర్ డివిజన్ గుమాస్తాలకు బ్రాహ్మణేతరులు, ముస్లిములు, నిమ్నజాతులకు చెందియుండి, 16-6-1939 తేదీ జి ఓ నెం 2364 ఎల్ ఏ లో విధించిన యోగ్యతలు కలవారినుండి 25-7-45 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి ఏ ఆర్ పి సర్వీసుతో సహా, మిలిటరిలోనుండి డిశ్చార్జి చేయబడిన అభ్యర్థులకు ప్రాముఖ్య మియ్యబడును

కే. రామకృష్ణయ్య చౌదరి,
కమీషనరు, కాకినాడ, 11-7-45

EDUCATIONAL

శ్రీ వీర్రాజు మిడిల్‌స్కూల్, పెద్దాపురం

ఈదిగువ యుపాధ్యాయులు కావలెను (1) వైయం. సి ఎ శిక్షణపొందిన ఫిజికల్ ఇన్‌స్ట్రక్టరు జీతం నెలకు రు 30/-+రు 10/-డియరి నెస్ అలవెన్సు. (2) డ్రాయింగు మాస్టరు, హైయర్ గ్రేడ్ జీతం నెలకు రు 25/-+రు 10/- డియర్ నెస్ అలవెన్సు. అభ్యర్థులు వెంటనే దరఖాస్తులు పంపుకోవలెను

పెద్దాపురం, 12-7-'45 } ముప్పన విశ్వనాథం, కరెస్పాండెంటు

టెండరు నోటీసు

ఇందుమూలమున తెలియజేయున దేమనగా, 1945-46 సం॥కు తూర్పు గోదావరి జిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సప్లయిచేయుటకు, గ్రూపులవారిగా కాకినాడ తూర్పు గోదావరిజిల్లా బోర్డుప్రెసెండెంటుగారికి ది 30-7-1945 సం రం తేదీ సాయంకాలము 4 గం లలోపున ఆఫీసులో చేరునట్లు సీలువేసిన టెండర్లు తిరిగి పిలువడమయినది

టెండరు దరఖాస్తు, షరతులుగల పారములు కాపీ 1-కి రు 2-0-0 లు చొప్పున చెల్లించి జిల్లాబోర్డు ఆఫీసులో ఆఫీసువున్న రోజులలో తీసుకొనవచ్చును ప్రతిగ్రూపులోను చేర్చిన సామానుల ఖరీదులు, చౌకను బట్టియు, వస్తువులనాణ్యములబట్టియు ఆయా గ్రూపుల వస్తువులమొత్తము ఖరీదునుబట్టి టెండర్లు ఆలోచించి ఖాయపర్చబడును

(సం.) బి బి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు, తూ॥ గోదావరి డిస్ట్రిక్టుబోర్డు

కాకినాడ జిల్లాబోర్డు ఆఫీసు ది 11-7-45

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్మ
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C



నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు 1959-61 వ సం॥ల రెండవ విక్టరీ ఋణమును - గురించిన విషయములు

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు మొదటి విక్టరీ ఋణము (1957) పదునొకండు నెలలు లోపుగానే అనగా 1945వ సం॥ ఫిబ్రవరిలో 112 కోట్ల రూపాయలకు మించిన ఋణమిమ్యబడిన తర్వాత తిరిగి తీసికొనబడినది.

అదే విధమైన ఉత్తమ షరతులమీద జారీచేయబడిన నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే రెండవ (1959-61వ సం॥వు) విక్టరీ ఋణము మరల తెలుపబడునంతవరకు, ఇప్పుడు అమలులో నున్నది

ఈ ఋణమును మీ బ్యాంకర్లద్వారా కొనవచ్చును వారు అన్ని విషయములను యేర్పాటు చేయుదురు లేక బొంబాయి కలకత్తా, మదరాసు ఢిల్లీ కార్యాలయాలోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో లేక ఇతర స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా లో లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలైనా మీరు దరఖాస్తు పెట్టుకొనవచ్చును

సంవత్సర మొదటికి నూటికి 3 వంతుల రేటు చొప్పున (డివిడెండ్) లాభములో భాగముల నుండి ఆదాయపుపన్నును తీసివేయగా మిగిలిన పైకము ఆగస్టు 15వ తేదీనను, ఫిబ్రవరి 15వ తేదీనను సంవత్సరమునకు రెండు సార్లు మీ పై విలాసమునకు పంపబడును

ఈ ఋణములో మీకు ఎంత మొత్తమునైనను దాచుకొనవచ్చును

మూలధనము భద్రముగానుండునని హామీ యియ్యబడినది సదరు ఋణము అనగా దిలువకు 1959వ సం॥ ఆగస్టు 15వ తేది కంటె ముందుగాకానుండ 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె అల్పము కాకుండ విడుదలచేసికొనవచ్చును

మీరు దాచుకొన్న మొత్తమును ఎప్పుడందైనను మీరు తిరిగివ్వవచ్చును దీనికన, సదరు ఋణము మార్కెటులో ఎప్పుడు పడితే అప్పుడు క్రయమగును. కనుక ఇప్పుడే దానికి దరఖాస్తు పెట్టుకొనుడు

ఆదాయపు పన్ను చెల్లింపనవసరములేని లేక తక్కువ రేటు చొప్పున ఆదాయపు పన్ను చెల్లింపవలసిన దానుల ఖాతాదారులకు ఆదాయపు పన్నులో మినహాయింపు యియ్యబడును

AAA 2221

డబ్బును కూడబెట్టి, అప్పుగానీయండి నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే 1959-61 వ సం॥ల రెండవ విక్టరీ ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

"ప్రాతః కాలపు ప్రథమ కర్తవ్యము"



ఎవని చేయుటకూ వైతన్యము లేనట్లు తోచిన పగలు ఎప్పుడైనప్పటికీ ఒక్కగ్లాసు తళతళ మెరయు ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్" సేవించుట ఇది రక్తమును శుద్ధిచే, చల్లపరచి, ఆమవాతములను బలపరచి, సహజమైన పుష్టిని, చైతన్యము చేకూర్చును

ప్రపంచమునందంతట 70 సంవత్సరములుగా తెలిసి ప్రజలచే వాడబడుచున్నది

ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"

ఈనోస్ మరియు "ఫ్రూట్ సాల్ట్" అను పదములు వాడ్డ చదువుటకు రిజిస్టరు చేయబడినవి

Copyright 1 G Eno Ltd

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి లి॥

(ఇండియాలో స్థాపింపబడినది)

హెడ్డాఫీసు

బాంబే మ్యూచుయల్ బిల్డింగు,

పోర్టు, బొంబాయి

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్, సాధారణ సర్వసభ్యుల సమావేశము బొంబాయిలోని బాంబేమ్యూచుయల్ బిల్డింగునందలి సొసైటి రిజిస్టర్డు ఆఫీసునందు, 1945 ఆగస్టు 4 తేదీ శనివారము సా॥ 4-30 గం॥కు (స్టాండర్డు టైము) దినుకొయ్యక్రమము జరుపుటకు గానూ బహిరంగము.

1 1944 డిశంబరు 31 నేడీలో అంతమైన సం॥నకు డైరెక్టర్ల రిపోర్టు, ఆడిటుకాబడిన రిపోర్టు అకౌంటు, ఆయవ్యయపట్టి, తీసుకొని ఆమోదించుట

2 రిటైరైనవారు, తిరిగి వెళ్ళినవారు అగు డైరెక్టర్లనో, యిద్దరు డైరెక్టర్లను వెన్నుకొనుట

3 ఈ సంవత్సరములకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట

బోర్డువారి అనుమతిని,

టి సి. కపూర్,

బొంబాయి 7 జూలై 1945 మేనేజరు

కోరి వాస్తవికనివేదిక, అకౌంట్లు కావలసినవారికి సంపబడును



కెనికోస్ పార్సులివర్ ఆయిల్

ఇది గండమాలవ్యాధి, రికెట్సు, లింఫాటిజం, అంతఃక్షయ, పాండువు, బలహీనత మొదలైనవాటికి అమోఘముగా పనిచేసి, శరీరములోని అవయవములన్నిటికి మంచి పటుత్వము చేకూర్చును ప్రతిగ్రాములోను 18,000 యూనిట్లు 'ఏ' విటమిను, 1420 యూనిట్లు 'డి' విటమినులు చేరివున్నవి

డిస్ట్రిబ్యూటింగ్ ఏజంట్లు

(1) సౌత్ యిండియా ట్రేడ్ ఎక్సుపాన్షన్ కంపెనీ, మద్రాసు, (కర్నాటకమునకు)

(2) పాల్ అండ్ పార్టనర్సు

కాకినాడ (మద్రాసు, ఉత్తర సర్కార్సు, ఒరిస్సా)

KENICO PRODUCTS

8 SIND MARKET MAHATMA GANDHI RD

KARACHI

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

కావలెను

మా వ్యవసాయక పరికరములు,

కర్రులు మొదలైన సామానులకు ఆంధ్ర జిల్లాలో యేజంట్లుగా పనిచేయుటకు, వ్యాపార సంస్థలు, వర్తకులు కావలెను.

THE METAL INDUSTRIES, Ltd.

SHORANUR

(Malabar)

బెంగాల్ నాగపూర్ రైల్వే.

పూరీలో రథ జాత్ర పుర్సవమునకు రైలు ప్రయాణ నిషేధము.

లోగడ ప్రకటించిన నోటీసుకు బదులుగా యిందుమూలమున ప్రజలకు తెలియపరచునదేమన, దిగువ తెలిపిన పర్మిటు గాని, సర్టిఫికెటు గాని కలిగియున్న వారికి తప్ప మిగతా ప్రయాణీకులు యెవరికిన్నీ, 1945-వ సం॥ జూలై 11-వ తేదిమొదలు 19-వ తేది వరకు (రెండురోజులు సహా) జరుగు రథజాతర పుర్సవమునకు గానుదిగువ స్టేషనులకు ప్రయాణము చేయుచున్నట్లు తలంపబడినవారికి, 1945-వ సం॥ జూలై 6-వ తేది మొదలు 19-వ తేది వరకు, ఒరిస్సా గవర్నమెంటువారి పుత్తరువుల ప్రకారము యే తరగతి టిక్కెట్లు గూడ యివ్వబడవు

(1) ఉత్సవము యిక్కడ చార్జీలో వున్న ఆఫీసరుగారినుండి గాని, డిస్ట్రిక్టు మేజస్ట్రీటుగారి నుండి గాని, డిస్ట్రిక్టు మేజస్ట్రీటుగారిచే అధికార మివ్వబడిన మరి యే యితర మేజస్ట్రీటుగారినుండి గాని యివ్వబడిన ఒక పర్మిటు

(2) కలరా నివారణకు టీకాలు వేయించుకున్నట్లు 1945-వ సం॥ఫిబ్రవరి 1-వ తేదికి పూర్వము కాకుండె, యీ విషయములో అధికారముపొందిన ఆఫీసరుగారినుండి యివ్వబడినట్టి సర్టిఫికెటు

కటక్	కెయిపదార్ రోడ్
బరంగ్	రెటాంగ
మయాటిపట్పూర్	కుర్దా రోడ్
కుహూరి	బలుగాన్
టపంగ్	ఖుసంకోపూర్
మంచేశ్వర్	గెలాంగ
భువనేశ్వర్	సలిగోపాల్
పూరి	గంగాధరపూర్
కలుపరఘూర్	నిరకర్ పూర్

నోటు — పైన తెలిపిన టీకాల సర్టిఫికెటు, మిలిటరీ వుద్యోగులు, 3 యేండ్లలోపు బిడ్డలు, విషయములోను, ఒరిస్సా, డైరెక్టర్ ఆఫ్ హెల్తు అండ్ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ ప్రిజన్సు లేదా ఒరిస్సా, అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగార్లు యిచ్చిన సర్టిఫికెట్లుగలవారి విషయములోను అవసరము లేదు

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,

బి ఎన్ రైల్వే, కలకత్తా

ప్రతి ముఖ్యపట్టణములో ధారాళమైన మరలు మీద నమ్మకమైన సబ్ ఏజంట్లు కావలెను

బాపట్ల వ్యవసాయ కళాశాల

ప్రారంభోత్సవ వివరాలు

(మా ప్రత్యేక విలేఖరి)

బాపట్ల, జూలై 16 బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవం సుముహూర్తాన నేడు 11 గంటలకు సరస్వతీ పూజతో మొదలైనది ఆకాశం మబ్బులు కమ్మి వర్షిస్తుందనిపించినా ఏమీ భంగం కలగకుండా చక్కగా వేసిన గట్టి పందిరిలో మునగాలరాజా, బి రామచంద్రారెడ్డి గుళ్ళపల్లి రాష్ట్ర ప్రముఖులును, జిల్లా రైతు ప్రముఖులును, రెండువేలకు పైగా జనసామాన్యమును విచ్చేసారు ప్రారంభోత్సవం జయప్రదం కావాలని జె టి బ్రౌన్, నెట్టులేన్, పిగాపురం మహారాజు, విజయనగరం రాజా, కుప్పం రాజా, సింగంపల్లి జమీందారిణి, సర్ టి విజయరాఘవాచారి, సర్ సి ఆర్ రెడ్డి, జెజవాడ గోపాలరెడ్డి, పి. ఆనంద రావు, పి హెచ్ రామిరెడ్డి, లక్కరాజు సుబ్బారావు, మాగంటి బాపినీడు గారలు పంపిన శుభాశీస్సులను డైరెక్టరు బి. వి నాగారు చదివి వినిపించారు

రామమూర్తిగారి ప్రసంగం వివరాలు

కళాశాల ప్రారంభోత్సవ ప్రసంగంలో శ్రీ కోరి రామమూర్తిగారు ఇల్లా చెప్పారు — శర్మదేవి సబ్‌కలెక్టరుగా 30 ఏండ్లు క్రితం నేను పనిచేసిన రోజులు నా కిప్పుడు స్ఫురణకు వస్తున్నవి యుద్ధం వచ్చాక భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యటం ఎంత అగత్యమో మరీ బోధపడింది ఈ అనుభవంతో మన దేశం స్వయంపోషకం గావటానికి మరం కృషిచెయ్యాలి శాంతి భద్రతలను నెలకొల్పటమూ, కిస్తీల వసూళ్లు చెయ్యటమే గాక, తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చెయ్యటం, ఆ వుత్పత్తి అయిన సరుకు సమంగా పంపకం అయ్యేట్లు చూడటం గూడా ప్రభుత్వపని అనుటవల్ల జాతి జీవనానికి వ్యవసాయం మూలాధారం ఉన్నదనుచేతనే కొయంబత్తూరు కళాశాలలో విద్యార్థుల సంఖ్య 96 ని, ఇక్కడ మరో 95 సంఖ్యని ప్రభుత్వవారు చేర్చుకున్నారు ఇంతమందికి శిక్షణ ఇవ్వటం అవసరం నూతన పద్ధతుల పరిపెంపకం, సాగుచెయ్యటం, అవలంబిస్తే మన్ల భారతదేశం ప్రథమ శ్రేణికి రాగలదు సాగు పద్ధతులూ, ఎరువు విషయాలూ ప్రభుత్వంవారు రిప్పుడు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు ఈ సందర్భంలో డా॥ బి వి నాగారు చూపిస్తున్న శ్రద్ధగణనీయం. రైతన్నలూ అంటే ప్రజల కెంత ధైర్యభక్తులుఉన్నవో వీరి అభ్యర్థన వ్యవసాయశాఖ అంటే గూడా అంత శ్రద్ధాభక్తులు గౌరవాదరణలు కలుగవలసియుంటాయి

గోదావరిపై రామయ్యపేటవద్ద ఒక రిజర్వాయరు కట్టాలని ప్రయత్నాలు చేస్తున్నాము అది సఫలమైనపుడు ఉత్తరాన విశాఖపట్నం దాకా, దక్షిణాన బాపట్లదాకా గంగకు నరుకొన్నవరం లేదు. సాగుదారుని ఆత్మను తాకకుండా సాగుచేసే భూమిని స్పృశించిరంగున సంప్రదాయకరమైన పరిణామం ఉంటుంది

బాపట్ల వ్యవసాయ కళాశాల పరీక్షలో ప్రథమ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని డా॥ విశ్వనాథగారి పేరిట ఒక బంగారు పతకాన్ని ఏటేటా ఇవ్వటానికి, శ్రీ కృష్ణయ్య చౌదరిగారు రూ 1200 విరాళాన్ని ప్రకటించారు ఇంకో బహుమతికి బ్రహ్మాండం లక్ష్మీనారాయణగారు రూ 1400 విరాళాన్ని ప్రకటించారు మద్దసుబ్బారావుగారు వ్యవసాయ కళాశాల ఉపయోగార్థం గుంటూరు నూనె మిల్లుల అసోసియేషను తరఫున యిస్తా రూ విరాళాన్ని ప్రకటించారు. ప్రసంగాలు పూడి సుబ్బారావుపంతులుగారి ఆదిరంధనాలతో సభ ముగిసింది

కింగ్‌జార్జి కాలేజి, హాస్పిటల్

ఇటీవల జరుగుతున్న మార్పులు

విశాఖపట్నంపౌరుల ఆందోళన

విశాఖపట్నం, జూలై 12 విన్న ఫర మందిరములో సూర్యాసుల త్రిరామశాస్త్రిగారి అధ్యక్షతలను జరిగిన బహిరంగసభలో కందాళం సర్వేశ్వరశాస్త్రి, కంచర్ల రామబ్రహ్మం, యం. తంగప్రావు, పంచంగి నరసింగరావు మున్నగు పురప్రముఖులు పలువురు కింగ్‌జార్జి హాస్పిటలు సంగతి సందర్భాలనుగురించి ఉపన్యసించినారు

ఇటీవల ప్రభుత్వమువారు కాలేజి సిబ్బందిని ఆస్పత్రిసిబ్బందిని గా గాయమందిని బదిలీ చేసి, ఆస్పత్రిలోని శస్త్ర పరికరాలను ముఖ్యమైన వాటిని చాలా చేరువకు దోటికి పంపివేస్తూ, యీ విధంగా యీ ముఖ్య సంస్థల హోదను తగ్గించి వేస్తున్నందుకు పదవారు బంగోళీ పడుతూ కాలేజిలోను ఆస్పత్రిలోను సౌకర్య సదుపాయాలు భంగపడిపోకుండా పాటి సంస్థలతో తూగగలిగేలాను ప్రభుత్వంవారు వెంటనే పూనుకోవలసినదని విన్నవించారు ఆస్పత్రిలో పరిపడ వసతి లేదు కనుక ఆంధ్రదేశం నానాప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే రోగుల సౌకర్యార్థం ఎక్కువ వసతి కల్గించవలసిందని కూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

విశాఖపట్నం ఆహారస్థితి

విశాఖపట్నం జూలై 9 స్థానిక ఆహార సలహాసంఘం జిల్లాకలెక్టరు ఎస్ జోసఫ్ రెడ్డిగారి అధ్యక్షతను 7 న సమావేశమైనది. ప్రస్తుతం నాలుగు నెలలకు సరిపోయే గ్రాసం నిలవ ఉన్నదనిన్ని గోధుమధాన్యం 15 నుంచి తొలగించినట్లూ తెలిపారు

భారతప్రభుత్వ ఆహారశాఖా సర్వాధికారి సబ్బు, హెచ్ జె బ్రిట్టెగారు నేడు ఇనుకికివచ్చి జిల్లా కలెక్టరుతో పోయి ప్రభుత్వపు గోదాములను చూచారు సరుకటకం చదివారు

కర్నూలు హైస్కూల్ జీతాల హెచ్చింపు

కర్నూలు, జూలై 15 కర్నూలు మ్యునిసిపల్ కౌన్సిల్‌వారు హైస్కూలు విద్యార్థులనుండి వసూలు చేసే 8 దపాల జీతము కాక 9-వ దపా కూడ వసూలు చేయ నిశ్చయించినారు ఇటీవల తీర్మానించుట కొచ్చియుండియు, ఇది అదనపు పన్ను వంటిదనియు, సందర్భంగా వసూలు చేస్తున్న గ్రంథ ఫీజు ఖర్చు కాకున్న దనియు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు సుబ్బరెడ్డిగారు ప్రకటిస్తున్నారు హైస్కూలు తరగతులనేకం నడిపేటలో జరుగుచున్నవి వర్షకాలంలో బాధగా ఉంటున్నది కనుక అధికారులు యీ విషయం ఆలోచించవలెను ఉపాధ్యాయులకు నెలజీతములు 3 నెలలకు ఒకసారి యిచ్చేపద్ధతి విద్యాబోధనకు ఉత్సాహకరం కాదు అనిన్నీ వీరు తెలుపుచున్నారు జీతాల హెచ్చింపును గురించి పై అధికారులకు మహజర్లు పోతున్నవి

హల్వాతిన్నవాని చావు

పోలీసుల దర్యాప్తు

నెల్లూరు, జూలై 15 తిరుపతి కృష్ణయ్య అనే కుప్పఉడ్చేవాడు హల్వాతిని నిన్న చనిపోయాడు శవపరీక్ష జరిగింది పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు ఈ తిరుపతి కృష్ణయ్య న్యూటాకీస్ థియేటర్‌లో సినిమా చెండో ఆట అయినతర్వాత హల్వా పొట్లం ఒకటి కన్పించగా దాని తిని, తన వాళ్ళకు కూడా పెట్టాడు డోకుడు, విరేచనాలు వచ్చినవి హాస్పిటలులో చేర్చారు. కాలంచెందాడు.

ఆత్మకూరు

కర్నూలు డివిజనల్ ఆఫీసరు 11 న ఆత్మకూరులో మకాం చేసినపుడు కిరసనాయిలు గొరకక చిరుపులు పరిగా సాగటంలేదనిన్నీ, ఆత్మకూరుకు 90 దపాలు నూనె వస్తున్నా తమకు మక్కినా గొరకటంలేదు సరుకు తమవద్ద 15 దపాలు తెప్పించవలసిందనిన్నీ ఆత్మకూరు హైస్కూలు పై తరగతుల విద్యార్థులు మహజరు కాలు చేసుకున్నారు ఆఫీసరు సావధానంగా విని పరిశీలించి చేస్తామన్నారు

పునాదిపాడు

పునాదిపాడు విద్యార్థి సంఘ వార్షికోత్సవం 9 న జరిగింది

రామమూర్తిగారికి సమ్మానం

రామమూర్తిగారు ఈరోజున ఉదయం రావటంతోనే బాలశిక్షలు అభినందనం చేశారు శ్రీ రామమూర్తిగారికి జిల్లాబోర్డు అధ్యక్షులు పి వి కృష్ణయ్యచౌదరిగారు రైతు సంఘంవారు సమ్మాన పత్రాలర్పించారు. రామమూర్తిగారు మాటవరసకు పాఠంకూడా చూచివచ్చారు.

మదరాసు రేడియో

జూలై 19 గురువారం

(వి. యు యం. 211 మీ) ఉ॥ 8-30, మ॥ 2-10 టి శ్రీనివాసయ్యంగారు (ఫిడేలు) మ॥ 1-0 సా॥ 5-30 డి పార్వతి మ॥ 2-30 రా॥ 10 0 యం దిగ్గప్రసాద్ మ॥ 3 0 హైస్కూలు పిల్లలకై తెలుగులో ప్రసారం సా॥ 6-30 రా॥ 8-45 వేణుగాన యస్ డి విశ్వనాథన్ (వీణ)

మదరాసు 2 ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7-0 జాతీయవిద్య-(దర్శ) ప్రా యం వెంకటరంగయ్య, డా॥ వియన్ శర్మా- 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 హంసాసామయ్య (వీణాగాత్రం) 6-0 బి కే అయ్యంగార్ అన్నావి రా॥ 8-0 సరినుపోచన శ్రీ యస్ వారిరాజ భాగవతులచే తమిళమున హరికథాకాలక్షేపం రా॥ 10-0 రికార్డులు

మదరాసు ధరలు

మదరాసు, జూలై 17:

వేరుసెనగ, (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసుడెలి 74 0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్స్‌అాక్సుతో నహా) రు 171-0-0 పెంగాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-0-9 కొబ్బరి కాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0 150-0-0 రెండోరకం కొరదాచేరి 95-0-0 105-0-0 ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంటి 190-0-0. దక్కెర కాన్పూరు 52-6-1 53-0-4

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (చిల్లరధర) 53-12-0 పెట్టా బంగారు తులం 79-12-0 పీనవెండి తులము 100-కి (రెడి) 138 0-0 తులం వెండి 1-కి 1-7-0

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 16

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను నిన్నటి ధర నేటి ధర

హాజరు	25⅝	25⅝
వాయిదా	25⅝	25⅝

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు టన్ను 1-కి

హాజరు పౌ 8-12-3 పౌ 8-12 3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై 16

వేరుసెనగలు కొలంబోండల్ పప్పు — ఇండియా, తూర్పుకోస్తా పనుకు టన్ను 1 కి నామకం

నిన్నటిధర	నేటి ధర
పౌ 32-0-0	పౌ 32 0-0

పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

పౌ 32 0-0	పౌ 32-0-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 16:

న్యూయార్కు దూది: జూలై 22 79 / 22 7 9 అక్టోబరు 23 07 / 23 07 డిసంబరు 23.08 / 23.08 జనవరి 23 05 / 23.05 మార్చి 23.06 / 23 06 మే 23 04 / 23 04 జూలై 22 82 / 22 82 అక్టోబరు 22 22 / 22 22 డిసంబరు 22 21 / 22 26

మిడ్లింగ్ హాజరు	23 51
అక్టోబరు (గరిష్టధర)	23 12
(కనిష్టధర)	22 95

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	23 08
నేటిముగింపు వెం	23 07

ఉచితము

ఎలా విరామకాలంలో పెట్టుబడి యేమీ లేకుండా నెలకు రూ 300/- నుంచి 600 వరకు సంపాదించుకోవచ్చును కష్టంలేదు, రహస్యం లేదు పేనకు వేలమంది లాభమొందినారు న్యూగోల్డు 4 జరల ఎ్యాన్సీ గాజులు, బొంబాయి ప్యాషన్ ఒక ఉంగరం, ఈ సెటుతో ఒకగొలుసు, ఒకజత రెమిపోలు కాంపిల్సు కలిగిన ఒకపెట్టెకు వ్రాయండి సచిత్రమైన క్యాటలాగు, ఎక్సుపరాలు పుచితం జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను

A N G COMPANY

P B 61 (A P M) Lahore 2(2 150)

మీ పిల్లవాడు జబ్బుగానుండి అవస్థపడుచున్న యెడల బి సి పి డబ్లియు.

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పుండ్లు, బంబిరేచనములు, సంధివాతపు బాధలు సాధారణము గ కలుగు జ్వరములు నగయిరా లన్నిటిని కుగుర్చును

BENGAL CHEMICAL

Calcutta Bombay

ఎం॥ ఎల్ దేశాయి అండ్ కో,

41, ఎంపరుమేరి మద్రాసు

విద్వాన్ పైడిపాటి సుబ్బరామ శాస్త్రిగారి

ఉషా సుందరి

[illegible] ఉదయ, నిద్రలేచి [illegible] కావలెను [illegible] పూర్తి వివరాలతో వ్రాయుడు—పైడి - 3 అట్రీ [illegible]—బెజవాడ

ప్రకటన

పక్కారంను అర్థకం వేసిన నూలు, తేలిక, దట్టము "కేల్‌కాస్" రంగులు, నీలము, ఎరుపు, ఆకుపచ్చ, లెంప్, తెలిగర "డ్రెంజాల్" రంగులు

కాంట్లు 20 సంవత్సరాలు మొదలు 100 నెంబరువరకు, అయిగ, పది పౌండలర్ట్లలు నొరుపుగ

మా ఫరము చాలా ప్రాచీనమైనది 1895 - ంలో జూలైలో స్థాపింపబడి దక్షిణ యిండియాలో బాగా పేరొందియున్నది

జాబులు యింగ్లీషులో గాని, తెలుగులో గాని వ్రాయవచ్చును

Messrs. LAGUDUVA & Co

Y L No MD 358

89, East Gate, MADURA



అన్నను, అతని జుట్టును బట్టి ఒక బ్రిల్‌క్రీమ్ పేరా సంపాదించాడని తెలుస్తున్నది. ఈనాటి నీ అదృష్ట తరుణం అని ఆశిస్తున్నాము.

"ప్రొఫెసర్" బ్రాండ్ బ్రిటిష్ మేడ్

సైస్‌రైటర్ రిబ్బన్సు (అన్నిరంగులలో)

"బుల్‌డాగ్" బ్రాండ్ సుపీరియర్ పేపర్ క్లిప్పులు

వివరములకు బ్రాంచీలు సోల్ డిస్ట్రిబ్యూటర్సు

THE SOUTH INDIA TRADE EXPANSION COMPANY,

Hassan Bldgs, 8, Sembudoss St, MADRAS G T

S N 5

మెట్రికులేషన్ పరీక్షకుపోవు యౌవనుల తల్లి తండ్రులకు మరియు పోషకులకు

మీ కుమారుడు పరీక్షలో ఉత్తీర్ణుడైనను కాకున్నప్పటికి, వానిని రాయల్ ఇండియన్ నేవీలో భారతసైన్యములో రాయల్ ఇండియన్ వైమానిక దళములో చేర్పించిన, వానిభావి జీవితమునకు శోభనుచేకూర్చినవారగుదురు ఉన్నత సాంకేతిక (టెక్నికల్) విద్యను అభ్యసించవలెనన్న ఎక్కువడబ్బు ఖర్చగును అయితే భారత రక్షణ శాఖలు మీ బాలునికి ఉత్తమ విద్యను మీపెద్దమైన ఖర్చులేకుండ నేర్పగలవు విద్యాభ్యాసకాలమునందే మంచి జీతము ఇవ్వబడును

మీ బాలుడు ఇప్పుడు ఈ లక్ష్యమైన తరుణమును పోగొట్టుకొనుటయెడల మీకర్తవ్యము

మీ బాలుడు యోగ్యతను పని చేయు ఉత్సాహమును దేహ దారుఢ్యమును సంపాదించుటచేత యుద్ధానంతరము టెక్నికల్ స్పెషలిస్టుగాని సివిలియన్ క్రాఫ్టుకోద్యోగములోనైనను చేరుటకుయోగ్యుడుగానుండును

మీ బాలుని జీవితపు అభివృద్ధిని అడ్డగించకుడు

AAA 180

ఈ క్రింద పేర్కొనబడిన చిరునామాలలోని దారులైనను వ్రాసి ఇంకా విషయములను తెలుసుకొనవచ్చును

మద్రాసు : [illegible] హైస్కూల్ మాంటోరోడ్, ఎగ్మోర్

బెంగుళూరు [illegible]

తిరుచినాపల్లి [illegible] రోడ్

బెజవాడ : బందరు [illegible]

కెల్లూరు 15 ఆఫీసర్సు లైన్

మైసూరు గాంధీ సర్కిల్

ప్రకటన

ది మెకిలెక్ న్యూట్రిమెంట్సు అండ్ ఫార్మస్యూటికల్సు, లిమిటెడ్.

(ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింథెటిక్సు ప్రొప్రయిటర్లు)

ఈస్టరన్ డ్రగ్సు అండ్ సింథెటిక్సు, మచిలీపట్నము అనుపేరుతో వ్యవహరింపబడుచున్న మచిలీపట్నములోని మా ఫ్యాక్టరీ తిరువణ్ణామలైలో మా మెయిన్ ఫ్యాక్టరీ లకును మా ప్రొడక్షన్లలో అనివార్యమైన ఆటంకం కల్గినందున, ఈ కారణంగా, తత్ఫలితంగా మా ఫ్యాక్టరీ పని ప్రారంభించుటకు అప్పటికంటే నష్టములు నిరంతరాయముగా జరుగుచున్నవి కాబట్టి యీ పని ఆలస్యమగుటకు మా అభిమానులు కాంట్రాక్టరులు మన్నింపవలెనని కోరుచున్నాము సెంట్రల్ సేల్సు ఆఫీసు యిప్పటి నుండి మద్రాసు [illegible] 94-ఎ, ఆర్మీనియన్ వీధిలో నున్నది [illegible], ఆర్డరులు, విచారణలు మరియు మరియు [illegible] మా సమస్త క్రాయగోరుచున్నాము

కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ,

మేనేజింగు యేజంట్లు

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G T Madras